### ఆర్టీసీ అద్దె బస్సులు..

తమిళనాడు సమీపంలో సముద్రంలో ఉన్న రామేశ్వరం ప్రాంతాన్ని ప్రధాన భూభాగంతో అనుసంధానించేలా నిర్మించిన టెక్నికల్ అద్భుతంగా న్యూ పంబన్ రైల్వే బ్రిడ్జిని అభివర్ణించవచ్చు. త్వరలోనే ఈ బ్రిడ్జిపై రాకపోకలు ప్రారంభం కానున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ ఈ అత్యాధునిక వారధిని ప్రారంభించనున్నారు. ఇది దేశంలోనే తొలి వర్టికల్ లిఫ్ట్ రైల్వే సీ బ్రిడ్జి.

# నిజం చెప్తాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

### బదులుగా నెలకు రూ. 77,220 చెల్లింపు...

విక్టరీ వెంకటేశ్ తాజా బ్లాక్ బస్టర్ 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలో గోదారి గట్టు మీద రామ చిలుకవే పాట ఎంత హిట్టయ్యిందో తెలిసిందే. చాలా ఏళ్ల తర్వాత మళ్లీ మైక్ పట్టుకున్న రమణ గోగుల ఈ పాటతో తన మార్క్ చూపించారు. మూవీ ట్రైలర్ విడుదలైన నాటి నుంచి ఈ పాటపై రీల్స్ చేస్తూ నెటిజన్లు వైరల్ చేశారు. సోషల్

సూర్యాపేట | గురువారం | 6-03-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 19 | పేజీలు: 4 | వెల: రూ.1/-


# ఢిల్లీకి ధనం మూటలు మోయడమే సీఎం రేవంత్ రెడ్డి జీవిత లక్ష్యం..

**- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

- బీఆర్ఎస్ హయాంలో సంక్షేమం..ప్రాజెక్టులు
- లక్షల కోట్ల అప్పు చేసినా కూడా తట్టెడు మట్టి తీసింది లేదు
- గల్లీలో గాలిమాటలు మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి
- నాడు అప్పులు తప్పని అడ్డగోలు అభాండాలు
- అడ్డికి పావుశేరుకు అమ్మేసి..



ఢిల్లీకి ధనం మూటలు మోయడమే సీఎం రేవంత్ రెడ్డి జీవిత లక్ష్యంగా పెట్టుకున్నారని మాజీమంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. భూములమ్మితేగానీ ప్రభుత్వాన్ని నడపలేని దుస్థితికి తీసుకువచ్చారని మండిపడ్డారు.. కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలుగా అప్పులు చేస్తోందని ధ్వజమెత్తారు. రాష్ట్ర భూముల తాకట్టు పెట్టి ప్రభుత్వాన్ని నడపాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. రూ. 30వేల కోట్ల విలువైన 400 ఎకరాల ప్రభుత్వ భూముల అమ్మకానికి సర్కారు పన్నాగం పన్నుతుందని ఆరోపించారు. నాడు భూములు అమ్మొద్దని సుద్దులు చెప్పిన రేవంత్ రెడ్డి నేడు అమ్మకానికి టెండర్లు పిలిచారని ఆరోపించారు. నిధుల సమీకరణ పేరుతో అడ్డికి పావుశేరుకు భూముల అమ్మకం చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిన తెలంగాణ ప్రగతిని కేవలం 15నెలల కాలంలోనే తిరోగమనం బాట పట్టించిన చేతకాని ముఖ్యమంత్రి రేవంత్ అని కేటీఆర్ మండిపడ్డారు. భూములు అమ్మితే కాని ప్రభుత్వాన్ని నడపలేని స్థితికి తెలంగాణను సీఎం రేవంత్ రెడ్డి తీసుకొచ్చారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. 30వేల కోట్ల నిధుల సమీకరణ కోసం తాజాగా హైదరాబాద్‌లోని విలువైన భూములను అడ్డికి పావుశేరుకు అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బ్యాంకులో తనఖా పెట్టిన భూములనే వేలం వేసి అమ్ముకోవడం ప్రభుత్వ దివాలాకోరు తనానికి నిదర్శనం అన్నారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగపల్లి మండలం కంచ గచ్చిబౌలి పరిధిలో ఉన్న ఈ 400 ఎకరాల భూములను అమ్మడం లేదని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన రేవంత్....ఊసరవెల్లి కంటే వేగంగా మాట మార్చారని కేటీఆర్ మండిపడ్డారు. అసెంబ్లీని మోసం చేసిన రేవంత్ ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హైడ్రా, మూసీ కూల్చివేతల వంటి తలాతోకలేని విధానాలతో రాష్ట్ర ఆదాయం తగ్గి ప్రభుత్వ భూములను అమ్ముకుంటే కాని ఆదాయం సమకూర్చుకోలేని స్థాయికి రేవంత్ సర్కార్ దిగజారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

### బీఆర్ఎస్ హయాంలో సంక్షేమం..ప్రాజెక్టులు..

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులతో ఎన్నో సంక్షేమ పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి రైతులు, పేదలను ఆదుకున్నామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. 70 లక్షల రైతులకు రైతుబంధు కింద రూ.73 వేల కోట్లు, రూ.28 వేల కోట్ల రుణమాఫీ, రూ.6 వేల కోట్లతో రైతు బీమా, లక్ష 11 వేల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారాన్ని తమ ప్రభుత్వం అందించిందన్నారు. అలాగే, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్, కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి, సీతారామ సాగర్ వంటి సాగునీటి ప్రాజెక్టులు, 45 వేల చెరువుల పునరుద్ధరణ, 45 లక్షల మందికి ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి, వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు, 30 మెడికల్ కాలేజీలను ప్రారంభించామని కేటీఆర్ అన్నారు.



## షోకాజ్ నోటీసులకు, సస్పెన్షన్లకు భయపడేది లేదు..

- కాంగ్రెస్ నుండి బహిష్కరించినప్పటికీ బీసీ ఉద్యమం ఆగదని వ్యాఖ్య
- కులగణన పారదర్శకంగా చేస్తేనే ఆదర్శంగా ఉంటుందన్న మల్లన్న
- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

మనం ఏదైనా పని చేస్తే తరతరాలుగా గుర్తుంచుకోవాలని, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏదైనా చేస్తే ఆయన మంత్రివర్గంలోని మంత్రులే మరిచిపోతున్నారని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. పార్టీ నుండి తనను బహిష్కరించడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ రోజు మీడియాతో మాట్లాడుతూ, షోకాజ్ నోటీసులకు, సస్పెన్షన్లకు భయపడేది లేదని అన్నారు. వారి పిల్ల గాండ్రింపులకు భయపడేవ్యక్తిని కాదని అన్నారు.తనను కాంగ్రెస్ నుండి బహిష్కరించినప్పటికీ బీసీ ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. కులగణన దేశానికి ఆదర్శంగా ఉండాలని ఆయన అన్నారు. కులగణన ద్వారా రాహుల్ గాంధీ తలెత్తుకొని తిరగాలని తాను ఆశించానని, కానీ అలా జరగలేదని విమర్శించారు. నూటికి నూరు శాతం పారదర్శకంగా చేస్తేనే ఆదర్శంగా ఉంటుందని పేర్కొన్నారు. కులగణన ద్వారా అగ్రవర్ణాలను ఎక్కువగా చూపించి, బీసీ వర్గాలను అణిచిపెట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు.

# గ్రూపు రాజకీయాలకు చెక్..

- తెలంగాణ కాంగ్రెస్‌లో సంచలనం
- మీనాక్షి నటరాజన్ త్రి గ్రూప్ ఫార్ములా
- కాంగ్రెస్‌కు మీనాక్షి కాయకల్ప చికిత్స
- గ్రూపు రాజకీయాలకు చెక్ పెట్టేందుకు ప్లాన్
- పార్టీ లైన్ దాటే వారిపై వేటు వేయడమే కాదు..
- ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్



తెలంగాణ కాంగ్రెస్‌లో నెలకొన్న సమస్యలకు చికిత్స చేసేందుకు మీనాక్షి నటరాజన్ సిద్ధమయ్యారు. ముఖ్యంగా గత కొంత కాలంగా హస్తం పార్టీకి తలనొప్పిగా మారిన కొత్త, పాత నేతల మధ్య సమన్వయలోపంకు ఫుల్ స్టాప్ పెట్టాలని ఓ నిర్ణయానికి వచ్చారు. ఇందుకు సరికొత్త ప్లాన్ అమలు చేయాలని నిర్ణయించారు. త్రి గ్రూప్ ఫార్ములాను అప్లై చేసి సమన్వయ లోపానికి ఫుల్ స్టాప్ పెట్టాలని నిర్ణయించింది. అంతేకాదు పదవుల విషయంలోనూ....కొత్త, పాత నేతల మధ్య జరుగుతున్న పదవుల పందేరానికి ఈ త్రి గ్రూప్ ఫార్ములా వర్కౌట్ అవుతుందని మీనాక్షి నటరాజన్ భావించారు. వీలైనంత తొందరగా ఈ త్రి గ్రూప్ ఫార్ములాను అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. పార్టీ పదవులు, నామినేటెడ్ పదవుల భర్తీలో ఈ కేటగిరిల వారీగా ప్రాధాన్యత ఇవ్వడం వల్ల నేతల మధ్య ఎలాంటి అంతరాయం ఏర్పడదని మీనాక్షి నటరాజన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో కల్లోలంపై ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ ఫోకస్ పెట్టారా? కాంగ్రెస్ పార్టీలోని లొల్లిల్లకు చెక్ పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారా? పార్టీ లైన్ దాటే వారిపై వేటు వేయడమే కాదు...నిజమైన కాంగ్రెస్ నేతలు..కార్యకర్తలకు పదవులు కట్టబెట్టాలనే యోచనలో ఉన్నారా?.. ముఖ్యంగా గ్రూపు రాజకీయాలకు ఛాన్స్ ఇవ్వకుండా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో సమన్వయ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీలో స్వేచ్ఛ ఎక్కువనో లేక మరే ఇతర కారణాలతోనో నేతలు మీడియా ముందుకు వచ్చి మరీ విమర్శలు చేయడంతోపాటు సంచలన ఆరోపణలు చేస్తూ పార్టీ కుమ్ములాటలను రోడ్డుమీదకు తెస్తున్నారు. ఇకపై ఇలాంటి అంతర్గత కుమ్ములాటలు రోడ్డుపైకి రాకుండా అసమ్మతి అనేది బయటకు పొక్కకుండా ఉండేందుకు ఆ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ అదిరిపోయే స్కెచ్ వేశారు. తెలంగాణ రాష్ట్ర రాజకీయాలలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ పార్టీని మూడు గ్రూపులుగా విభజించి సరికొత్త రాజకీయానికి నాంది పలికారు.

# తెలంగాణకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోం...

- బీజేపీ-చంద్రబాబు కుట్రలను తిప్పికొడతాం
- రేవంత్ చేతగానితనాన్ని ఎండగడతాం
- మాజీమంత్రి హరీశ్ రావు



ఏపీ సీఎం చంద్రబాబు సమన్యాయం, రెండు కళ్ల సిద్ధాంతం వట్టి మాటలేనని మాజీమంత్రి హరీశ్ రావు ఆరోపించారు. నాడు ప్రాజెక్టులను అడ్డుకున్నడు, నేడు నీటిని అక్రమంగా తరలించే యత్నం చేస్తున్నడు అని ఆరోపించారు. తెలంగాణకు అన్యాయం చేయడంలో చంద్రబాబైనా, జగన్ అయినా ఇద్దరిదీ ఒకే బాట అని విమర్శలు గుప్పించారు. 8 మంది కాంగ్రెస్ ఎంపీలు, 8మంది బిజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా తెలంగాణ ప్రయోజనాలు కాపాడటంలో విఫలమయ్యారని ధ్వజమెత్తారు. కేంద్రంలో పలుకుబడి అడ్డం పెట్టుకొని చంద్రబాబు చేసే కుట్రలకు బిజేపీ వత్తాసు పలుకుతుంటే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చోద్యం చూస్తున్నారు'అని మాజీమంత్రి హరీశ్ రావు ఆరోపించారు. తెలంగాణ నీటి హక్కుల కోసం ఎప్పటికీ పోరాటం చేసేది బీఆర్ఎస్‌నే. చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే, తెలంగాణ నిర్మిస్తున్న ప్రాజెక్టులకు అభ్యంతరం లేదని కేంద్రానికి లేఖ రాయాలి అని మాజీమంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై మాజీమంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజెత్తారు. నాడు ప్రాజెక్టులను అడ్డుకున్నాడు...నేడు నీటిని అక్రమంగా తరలించే యత్నం చేస్తున్నాడు అని ఆరోపించారు. 'కాళేశ్వరం ప్రాజెక్టును వ్యతిరేకించలేదని...

# తెలంగాణలో బీజేపీకి ఫుల్ జోష్...

- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంలో అంజిరెడ్డి విజయం...
- కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్ స్టార్ట్ అయిందన్న బండి సంజయ్...
- కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్ స్టార్ట్...
- అంజిరెడ్డికి కిషన్ రెడ్డి అభినందనలు...



తెలంగాణ బీజేపీలో ఫుల్ జోష్ నెలకొంది. తెలంగాణ రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగగా..ఒక టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో బీజేపీ మద్దతు అభ్యర్థి మల్క కొమురయ్య విజయం సాధించిన సంగతి తెలిసిందే. తాజాగా గ్రాడ్యుయేట్ స్థానంలో కూడా బీజేపీ విజయం సాధించింది. మూడింటిలో రెండు ఎమ్మెల్సీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకోవడంతో... ఆ పార్టీ నాయకులు, కార్యకర్తల్లో సరికొత్త జోష్ నెలకొంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...

తెలంగాణ బీజేపీలో ఫుల్ జోష్ నెలకొంది. తెలంగాణ రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగగా..ఒక టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో బీజేపీ మద్దతు అభ్యర్థి మల్క కొమురయ్య విజయం సాధించిన సంగతి తెలిసిందే. తాజాగా గ్రాడ్యుయేట్ స్థానంలో కూడా బీజేపీ విజయం సాధించింది. ఉమ్మడి కరీంనగర్ - మెదక్ - నిజామాబాద్- ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంలో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓట్లతో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపొందారు.అయితే అధికారిక ప్రకటన కోసం... ఈసీ నుంచి ఆర్‌వో అనుమతి కోరారు. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.కరీంనగర్ - మెదక్ - నిజామాబాద్- ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం ఓట్ల లెక్కింపు మార్చి 3వ తేదీన ఉదయం 8 గంటలకు ప్రారంభమైంది. రెండున్నర రోజుల పాటు సుదీర్ఘంగా ఓట్ల లెక్కింపు సాగింది. అయితే మొదటి ప్రాధాన్యత ఓట్లతో ఫలితం తేలకపోవడంతో... అధికారులు ఎలిమినేషన్ ప్రక్రియ చేపట్టారు. అయితే గెలుపుకు అవసరమైన మేజిక్ ఫిగర్ చేరుకోకపోయినప్పటికీ... ఓట్ల పరంగా ముందు వరుసలో ఉన్న అంజిరెడ్డిని విజయం వరించింది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ అభ్యర్థి నరేంద్ రెడ్డి కౌంటింగ్ కేంద్రం నుంచి వెళ్లిపోయారు. ఆ సమయంలో ఆయన కన్నీరు పెట్టుకున్నారు.ఇప్పటికే కరీంనగర్ - మెదక్ - నిజామాబాద్- ఆదిలాబాద్ టీచర్ ఎమ్మెల్సీ స్థానం కైవసం చేసుకున్న బీజేపీ...

# భవన నిర్మాణ కార్మిక సంఘం ఎన్నిక





డిండి ,మార్చి 5, (నిజం న్యూస్): ఎఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘము డిండి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను రాష్టఅధ్యక్షులు పల్లా దేవేందర్ రెడ్డి, జిల్లాఅధ్యక్షులు నూనె రామస్వామి సమక్షములో ఏకగ్రీవముగా ఎన్నుకోవడము జరిగింది.మండల అధ్యక్షులుగా బుసిపాక సాయిలు, ప్రధాన కార్యదర్శిగా ఎలిమినేటి దేవయ్యలను ఎన్నుకోవడము జరిగినది డిండి మండలములోని కందుకూరు గ్రామములో జరిగిన మండల 8వ మహాసభలో ఏకగ్రీవముగా ఎన్నుకున్నట్లు భావన నిర్మాణ కార్మిక సంఘము జిల్లాప్రధాన కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు తెలిపారు మండల ఉపాధ్యక్షులుగా తోటపల్లి నాగయ్య, వేముల ప్రవీణ్, సుగురి తిరుపతయ్య, సహాయకార్యదర్శులుగా సత్తయ్య, చెన్నయ్య, జమ్ములు, కోశాదికారిగా శ్రీనుతో పాటు 21 మంది కార్మికులతో మండల కౌన్సల్ ఎన్నుకున్నాటు తెలిపారు.నూతనముగా ఎన్నికైన మండల అధ్యక్ష, ప్రదాన కార్యదర్శులు మాట్లాడుతూ భావన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారము కొరకు పనిచేస్తూసంఘము బలోపేతానికి కృషి చేయ్యనున్నట్లు తెలిపారు.ఇట్టి ఎన్నికలో ఎఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘము రాష్ట అధ్యక్షులు పల్లా దేవేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి డిండి మండల మాజీ ఎంపిపి బొడ్డుపల్లి వెంకట రమణ, రైతు సంఘము జిల్లా అధ్యక్షులుఎం.డి. మైనోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు

**- వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్,**
**- కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 05(నిజం చెపుతాం)భువనగిరి పట్టణ పరిధిలోని అనంతరం వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ విభాగంలో ఫ్రెషర్స్ డే వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్, కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఫౌండర్ స్వర్గీయ స్వర్గీయ దరిపల్లి అనంత రాములు గారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ...విద్యార్థి దశ చాలా కీలకమైందని ఈ దశలోనే విద్యార్థులు ఉన్నత పౌరులుగా ఎదగాలని అన్నారు. విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాలను ఎప్పటికప్పుడు వారిలో దాగి ఉన్న ఇన్నోవేషన్ల ను విజయవంతం చేసే దిశగా ఉంటామని అన్నారు. వాత్సల్య కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ...మీ లక్ష్యాలను సాధించినప్పుడే జీవితం



సార్ధకం అవుతుందని ప్రతి విద్యార్థి వారి యొక్క లక్ష్యాలను ఎంచుకొని దానిని నెరవేర్చుకోవాలని తద్వారా ఉన్నత స్థాయికి ఎదుగుతారని అన్నారుక్యాంపస్ ప్లేస్మెంట్లలో విద్యార్థులందరికీ ఉద్యోగాలు వచ్చే విధంగా మాపై బాధ్యత ఉందని, దాన్ని ఖచ్చితంగా నెరవేరుస్తామని అన్నారు. ప్రతీ సంవత్సరం జాబ్ మేళాలు నిర్వహించి విద్యార్థులకు నూరు శాతం ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారు. ప్రిన్సిపల్ బి.వి రెడ్డి మాట్లాడుతూ...100 శాతం మార్కులు సాధించే దిశగా విద్యార్థులను నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అని అన్నారు.



తదనంతరం విద్యార్థులు ట్రెడిషనల్ దుస్తులతో ర్యాంప్ వాక్ నిర్వహించినారు. ఈ కార్యక్రమమునకు వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్,కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తో పాటు ప్రిన్సిపల్ బి.వి.రెడ్డి,అకాడమిక్ ఇన్చార్జ్ గొల్లపల్లి సురేష్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు నరేందర్ రెడ్డి, ెంకటేష్,రామాంజనేయులు,శృతి,నర్మద,కరుణాకర్,ప్రగతి,రేఖ, పరమేశ్వరి,శ్రీధర్ బాబు,సునీల్, భవాని అడ్మినిస్ట్రేటివ్ స్టాప్ గోపాలకృష్ణ, చంద్రశేఖర్,కావ్య, శంకర్,కల్పన,స్నాపిక మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన వేముల వీరేశం




నకిరేకల్ మార్చి 5 ( నిజం చెప్తాం )నకిరేకల్ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం అన్నారు, బుధవారం నాడు మున్సిపాలిటీ పరిధిలోని 08,09,05 వార్డులో రూ. 60 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సి.సి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు..ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ ఛైర్మన్ చెవుగోని రజిత - శ్రీనివాస్, %ూూజూ% ఛైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, నాలుగో వార్డ్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ మరియు స్థానిక కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# కొన్నే కమలమ్మ గారి కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సాయం అందజేత

**- బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,సామాజిక వేత్త,డాక్టరు ర్యాకల శ్రీనివాస్**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 05(నిజం చెపుతాం) భువనగిరి మండల పరిధిలోని హన్మపురం గ్రామానికి చెందిన కొన్నే కమలమ్మ గారు మరణించారు. ఇట్టి విషయము తెలిసిన వెంటనే బిఆర్ఎస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా సీనియర్ నాయకులు,సామాజిక వేత్త,డాక్టరు ర్యాకల శ్రీనివాస్ ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ..వారి కుటుంబ సభ్యులకు 5000 వేల రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ ఆర్థిక సహాయన్నీ ఆయన మాజీ వార్డు సభ్యులు నాగపూరి కృష్ణా చేతుల మీదుగా మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# ఉద్దీపన పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం




నకిరేకల్ మార్చి 5 ( నిజం చెప్తాం )నకిరేకల్ శాసనసభ్యులు ఎమ్మెల్యే వేముల వీరేశం స్థాపించిన ఉద్దీపన వివియం పాఠశాలలో నేడు అనగా బుధవారం తేదీ 5.3. 2025న ఉద్దీపన వివియం ఎయిడెడ్ పాఠశాల నందు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ హెూదాలలో వారికి కేటాయించబడిన పోస్టులను సమర్ధవంతంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ విద్యావేత్త ఉద్దీపన అడ్వైజర్ డాక్టర్ కె.ఎన్. ఆనందన్ గారు విద్యార్థుల ఉద్దేశించి సందేశం ఇచ్చారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుంటారని మరియు బాధ్యతాయుతమైన పౌరులుగా తయారవుటకు ఇది వేదిక అవుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా స్వపరి పాలన కార్యక్రమంలో పార్టిసిపేట్ చేసిన విద్యార్థులకు బహుమతులను ఆనందన్ సార్ అందించారు. దినోత్సవం లో ఈ కార్యక్రమంలో 21 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా 20 మంది విద్యార్థులు మినిస్టర్, కలెక్టర్, డీఈవో ఎంఈఓ మరియు ఇతర పోస్టులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర భద్రయ్య ఉద్దీపన అకాడమీక్ కోఆర్డినేటర్ కె రామకృష్ణ ఉపాధ్యాయులు రామయ్య జీవన్ సోనీ హారతి నాగజ్యోతి నందన తదితరులు పాల్గొన్నారు

# రెండు ఎకరాల ప్రభుత్వ భూమిలో అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని

**- ప్రభుత్వమే ఇందిరమ్మ ఇల్లు నిర్మించి అర్హులైన పెదలకు అందించాలి**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 05(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ కార్యాలయం ముందు అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని సిపిఐ పార్టీ ఆలేరు మండల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ...ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో అర్హులైన పేదలు సొంత ఇల్లు స్థలం లేక అద్దెల ఇంట్లో ఉండి కిరాయిలు కట్టలేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉందని కొలనుపాకలో గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ కట్టించిన పక్కన ప్రభుత్వ స్థలం రెండు ఎకరాల భూమి ఉంది గతంలో ఆలేరు ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా చేసి ఎమ్మార్వో గారికి మెమొరండం ఇవ్వడం జరిగింది, మళ్లీ తరువాత భూమి మీదికి పోయి అర్హులైన పేదలతో ఎర్రజెండాలు నాటడం జరిగింది,ప్రభుత్వం ఎన్నికల ముందు వాగ్దానాలు ఇందిరమ్మ రాజ్యం వస్తే ఇంటింటి సౌభాగ్యం అని కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఎన్నికల




ముందు చెప్పడం జరిగింది. ఇప్పటికీ ప్రజా పాలనలో దరఖాస్తులు పెట్టుకున్న అనేకసార్ల దరఖాస్తులు ఇచ్చిన అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు గాని ఇందిరమ్మ గాని రాలేదు ఇప్పటికైనా ఈ ప్రభుత్వం అర్హులైన పేదలకు 100 గజాలు ఇంటి స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని సిపిఐ పార్టీ డిమాండ్ చేయడం జరిగింది.అనంతరం జే.సి వినతి పత్రం సమర్పించారు. ఈ



కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, శాఖ కార్యదర్శి కొలనుపాక పొన్నబోయిన రవి,గిరబోయిన సామి, ప్రజానాట్య మండల్ బాధ్యుడు పోతు ప్రవీణ్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు మోతే భవాని,సంపత్ లక్ష్మి, గార బిక్షపతి,కవిత, ఉప్పలమ్మ,బుచ్చిగారి యాదమ్మ,లక్ష్మి,ఎల్లమ్మ, దార ఓదయ్య,రామనరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మదర్ డైరీ,విజయ డైరీలు బకాయిపడ్డ 85 కోట్ల రూపాయల పాల బిల్లులను వెంటనే రైతులకు చెల్లించాలి

**- ఈనెల 11న జిల్లా కలెక్టరేట్ ముందు పాల రైతుల ధర్నా**
**- తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 05(నిజం చెపుతాం)పాల రైతులకు మదర్ డైరీ 5బిల్లులు,విజయ డైరీ 4బిల్లులు బకాయి పడ్డ మొత్తం 85 కోట్ల రూపాయలను వెంటనే పాల రైతులకు చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ సంబంధిత యాజమాన్యాలను డిమాండ్ చేశారు. బుధవారం రోజున భువనగిరి మండలం నమాత్ పల్లి పలస్సహకర సంఘం వద్ద పాలరైతులతో కలిసి ఈనెల 11న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు సంబంధించినటువంటి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ... వ్యవసాయం రంగం తర్వాత రైతులకు పాడి పరిశ్రమ బ్రతుకు తెరువుగా ఉన్నదని అట్లాంటి ఉపాధినిస్తున్న పాడి పరిశ్రమను పాలక ప్రభుత్వాలు అనుసరించిన తప్పుడువిధానాలవల్ల నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటు సంస్థలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వడం వల్ల ప్రభుత్వ సంస్థలైన విజయ డైరీ,మదర్ డైరీలు నష్టాల్లోకి నెట్టి వేయబడుతున్నాయని అన్నారు. దేశీయ పాలను కాకుండా విదేశీ పాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దిగుమతి చేసుకోవడం వల్ల దేశీయ పాల రైతులు తీవ్రమైనటువంటి నష్టాలకు గురవుతున్నారని అన్నారు.విదేశాల నుండి దిగుమతి చేసుకునే పాల ఉత్పత్తులపై సుంకాలను పెంచి దిగుమతులను అరికట్టాలని అన్నారు. ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలకు సంబంధించినటువంటి మదర్ డైరీ



సంస్థ అప్పుల్లో కూరుకుపోయిందని అందుకు సంస్థను గట్టెక్కించాలంటే సంస్థ యొక్క ఆస్తులను అమ్మాల్సి వస్తుందని మదర్ డైరీ చైర్మన్ ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండించారు.రోజుకు లక్ష 15 వేల లీటర్ల పాలను సేకరిస్తున్నటువంటి మదర్ డైరీ సంస్థ యాజమాన్యం వ్యాపారం చేయడంలో ఘోరంగా విఫలం కావడంవల్లనే సంస్థ నష్టాలకి కారణం అన్నారు. నష్టాల్లో ఉన్న సంస్థని రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్స్ రూపంలో సహకరించాలని కోరారు. సంస్థకు సంబంధించినటువంటి అధికార యంత్రాంగం,సిబ్బంది సంస్థ లాభాల్లోకి వచ్చేందుకు కావలసినటువంటి చర్యలు చేపట్టాలని అన్నారు.విజయ డైరీ ప్రభుత్వ సంస్థ అయినప్పటికీ 15 రోజులకు ఒకసారి ఇవ్వాల్సినటువంటి పాల బిల్లులను ఇవ్వకపోవడం వల్ల రైతులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రోజుకు మూడు లక్షల 50 వేల లీటర్ల పాలు సేకరించే ఇట్టి సంస్థ,సేకరించిన పాలను విక్రయించే వ్యాపారాన్ని పకడ్బందీగా చేసి సంస్థను మరింత లాభాల్లోకి తీసుకురావాలని అన్నారు.పాల ఉత్పత్తికయ్యే ఖర్చులను,పెరుగుతున్న ఇతర ముడి సరుకుల ధరలను దృష్టిలో పెట్టుకొని పాల రేట్లు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ నాగు క్రాంతి కుమార్,మాజీ చైర్మెన్ జిట్ట సత్తిరెడ్డి, మాజీ చైర్మన్ఎల్లంల వెంకటేశం,మాజీ పాల సంఘం సెక్రటరీ అతికం మధు,జీట్ట రాజి రెడ్డి, జిట్ట రవీందర్ రెడ్డి,నాగు నర్సింగరావు,ఉడుత సిద్ధులు,జిట్ట చంద్రా రెడ్డి, కంబాల పల్లి జంగయ్య, ఎల్లంల వెంకటేశం, (తాతయ్య)ఎల్లంల జంగయ్య,ఏళ్లంల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడలో సంక్రాంతికి వస్తున్నాం 50 రోజులు వేడుకలు




కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 5: – కాకినాడ నగరంలోని శ్రీ తిరుమల థియేటర్లో మంగళవారం రాత్రి విక్టరీ వెంకటేష్ హీరోగా నటించిన సంక్రాంతి వస్తున్నాం సినిమా 50 రోజుల వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం శ్రీ తిరుమల థియేటర్లలో కేక్ కట్ చేసి అభిమానులు తన ఆనందోత్సవాలను పంచుకున్నారు. ఈ ఏడాది సంక్రాంతికి రెండు భారీ సినిమాల మధ్య ఎటువంటి అంచనాలు లేకుండా విడుదలై భారీ కలెక్షన్లను కొల్లగొట్టి రికార్డు స్థాయిలో కనక వర్షం కురిపించిందని అభిమానులు చెప్పారు. ఇంతటి ఘనవిజయం సాధించటానికి కారణమైన ప్రేక్షకులకు, చిత్ర నిర్మాతలకు, పంపిణీ దారులకు కాకినాడ వెంకటేష్ అభిమానులు ధన్యవాదాలు తెలిపారు. సంక్రాంతి వస్తున్నాం సాధించిన కలెక్షన్ రికార్డులు తెలియజేసే విధంగా శ్రీ తిరుమల థియేటర్లో అభిమానులు ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీలు చూపరులను ఆకట్టుకున్నాయి.

## నర్సీపట్నం బస్టాండ్ వద్ద గంజాయి పట్టివేత...



కాకినాడ జిల్లా తుని నిజం బ్యూరో( రామరాజు) మార్చి 5 ం– కాకినాడ జిల్లా ఎస్పి శ్రీ జి.బిందుమాధవ్ ఐపీస్ సూచనల మేరకు పెద్దాపురం డిఎస్పీ శ్రీ డి.శ్రీహరిరాజు పర్యవేక్షణలో తుని టౌన్ సిఐ ఎం.గీతారామకృష్ణ మరియు ఎస్ ఐ విజయబాబు వారి సిబ్బంది నర్సీపట్నం బస్ స్టాప్ వద్ద ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 6 కేజీల గంజాయి ని స్వాదీనపరచుకోవడమైనది. వీరి పేర్లు1)బొడ్డు వరప్రసాద్ వయస్సు 26 ,కాంటారం గ్రామం,కొయ్యూరు మండలం, ఏ ఎస్ ఆర్ జిల్లా.2) వెనిగళ్ల పద్మ వయస్సు 43, మహంతిపురం, విజయవాడ సిటీ వరప్రసాద్ మీద మూడు పాత గంజాయి కేసులు ఉన్నవి నాతవరం,నర్సీపట్నం రూరల్,డొంకరాయి స్టేషన్లలో కేసులు కోర్టు పరిధి లో వున్నవిఏపద్మ మీద విజయవాడ భవానిపురం స్టేషన్, నంద్యాల జిల్లా బి.ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో కేసులు ఉన్నవి. ఈ కేసులో ఉన్న ఇద్దరు ముద్దాయిలు చాలా కాలం నుంచి గంజాయి వ్యాపారం చేస్తున్నారు వీరికి ఉన్న పరిచయాలతో వీరు ఉంటున్న ప్రాంతాల నుండి గంజాయి రవాణా చేయడం అమ్మటం,ఇతరులను యువతను మత్తుకు అలవాటు చేయటం జరుగుతుంది. ఇది తీవ్రమైన నేరం కావున గంజాయి రవాణా చేయడం కలిగి ఉండటం సేవించడం క్షమించరాని నేరం కాబట్టి ప్రతి ఒక్కరూ వ్యసనాలకు బానిస కాకుండా ఉండాలని కోరుకుంటున్నాము ఇట్లాంటి వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి పోలీసు వారికి తగు సమాచారం ఇవ్వాలని కోరుకుంటున్నాంసిఐ తుని టౌన్ పిఎస్ 9440796572

## పాఠశాల క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేసిన రిటైర్డ్ హెడ్మాస్టర్



చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్)మార్చి: 5చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎడ్లపాడు పాఠశాలకు %వీ% ఆంజనేయులు (రిటైర్డ్ హెడ్మాస్టర్ ఎడ్లపాడు) పాఠశాల క్రీడాకారులకు పదివేల రూపాయల విలువచేసే క్రీడా దుస్తులను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం విజయభారతి ఎస్ఎంసి చైర్మన్ రిహానా , పల్నాడు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘ సెక్రటరీ ఖాదర్ మస్తాన్ , మరియు పల్నాడు జిల్లా అధ్యక్షులు పాల్ సుధాకర్ %ఎ.జ% నాగరాజు, షేక్ ఇస్మాయిల్, ఏ ఎం జి రాజు,శ్రీకాంత్, మధు, అమీర్ ఎడ్లపాడు %ూణ% అషితున్ పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ క్రీడలలో పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలి కోరడం జరిగింది క్రీడా దుస్తులు బహుకరించిన ఆంజనేయులుకి పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు చిలకలూరిపేట జోనల్ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం సన్మానించడం జరిగింది.

# ఒత్తిడిని అధిగమించేందుకు మహిళా ఉద్యోగులకు క్రీడలు దోహదం...

### - కలెక్టర్ షాన్ మోహన్..

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు ) మార్చి 5:– ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న మహిళా ఉద్యోగులు తమ విధుల్లోని ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలు దోహదపడతాయని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏపీఎన్జీజీవో అసోసియేషన్( ఆంధ్రప్రదేశ్ నాన్– గెజిటెడ్, గెజిటెడ్ ఆఫీసర్స్) ఆధ్వర్యంలో జిల్లా క్రీడా మైదానంలో రెండు రోజుల పాటు మహిళా ఉద్యోగులకు నిర్వహిస్తున్న స్పోర్ట్స్ మీట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హాజరై, స్పోర్ట్స్ మీట్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్, షాన్ మోహన్, ఏపీఎన్జీజీవో అసోసియేషన్ పతాకాన్ని జిల్లా అధ్యక్షుడు గుద్దటి రామ్మోహన్ రావులు ఆవిష్కరించారు. అనంతరం క్రీడలు ప్రారంభిస్తు జిల్లా కలెక్టర్ ప్రకటన చేసి, బెలూన్స్ ఎగరవేశారు. అనంతరం 100 మీటర్ల పరుగు పందాన్ని జిల్లా కలెక్టర్ ఏపీఎన్జీజీవో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి జండా ఊపి లాంచనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ బుధ గురువారాల్లో రెండు రోజులు మహిళా ఉద్యోగులు తమ రోజువారి విధులను పక్కనపెట్టి వయసుతో సంబంధం లేకుండా అందరూ ఈ ఆటల పోటీలలో పూర్తిగా నిమగ్నం కావాలన్నారు. ఏపీఎన్జీజీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో మహిళాలు ఉత్సాహంగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. నిత్యం కార్యాలయాల్లోని విధులు, కుటుంబ బాధ్యతలతో మహిళలు ఒత్తిడికి గురవుతూ ఉంటారన్నారు. శారీరకంగా బలంగా ఉన్నప్పుడే సరైన నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఇతర జిల్లాల్లోని లేని మంచి సంస్కృతిని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏపీఎన్జీజీవో అసోసియేషన్ ప్రతినిధులు అమలు చేయడం అభినందనీయమన్నారు. ఈ క్రీడా పోటీలను భవిష్యత్తులను కొనసాగించేలా అసోసియేషన్ ప్రతినిధులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ లావణ్య కుమారి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర కీలకమైనదన్నారు. మహిళలు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉన్నప్పుడే తమ కుటుంబాలను, ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించగలరని ఆమె తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏపీఎన్జీజీవో అసోసియేషన్ అధ్యక్షులు జి రామ్మోహన్ రావు మాట్లాడుతూ 2019 నుంచి మహిళా దినోత్సవం పురస్కరించుకుని మహిళా ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహించడం ప్రారంభించామన్నారు. కొవిడ్ కారణంగా రెండు సంవత్సరాలు ఈ క్రీడా పోటీలు నిర్వహించలేదని ఆయన తెలిపారు. రెండు రోజులపాటు జరిగే ఈ క్రీడా పోటీల్లో 12 రకాల వివిధ పోటీలు



నిర్వహిస్తామన్నారు. జిల్లాలోని మహిళా ఉద్యోగులను ప్రోత్సహిస్తూ ఈ స్పోర్ట్స్ మీట్లో మహిళా ఉద్యోగులందరూ పాల్గొనేలా రెండు రోజులు ప్రత్యేకంగా సెలవు మంజూరు చేసినందుకు ఆయన ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏపీఎన్జీజీవో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పీ శ్రీనివాసు, జిల్లా కార్యదర్శి పి వెంకటకృష్ణ, ఏపీఎన్జీజీవో అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఎ రామానాయుడు, బి ఆశీర్వాదం, మహిళా విభాగం చైర్ పర్సన్ బి సుజాత, జిల్లా కోశాధికారి వై పద్మ మీనాక్షి, మహిళా విభాగం కన్వీనర్ ఎ దేవి, వివిధ శాఖల ఉద్యోగుల అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ఎన్జీవో గెజిటెడ్ నాన్ - గెజిటెడ్ మహిళల స్పోర్ట్స్ మీట్ ప్రారంభోత్సవాలు

కాకినాడ, మార్చి 5 (నిజం ప్రతినిధి):ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న మహిళా ఉద్యోగులు తమ రోజువారి విధుల్లోని ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలు దోహదపడతాయని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏపీఎన్జీజీవో అసోసియేషన్( ఆంధ్రప్రదేశ్ నాన్– గెజిటెడ్, గెజిటెడ్ ఆఫీసర్స్) ఆధ్వర్యంలో జిల్లా క్రీడా మైదానంలో రెండు రోజుల పాటు మహిళా ఉద్యోగులకు నిర్వహిస్తున్న స్పోర్ట్స్ మీట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ హాజరై, స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్, షణ్మోహన్, ఏపీఎన్జీజీవో అసోసియేషన్ పతాకాన్ని జిల్లా అధ్యక్షుడు గుద్దటి రామ్మోహన్ రావు ఆవిష్కరించారు. అనంతరం క్రీడలు ప్రారంభిస్తు జిల్లా కలెక్టర్ ప్రకటన చేసి, బెలూన్స్ ఎగరవేశారు. అనంతరం 100 మీటర్ల పరుగు పందాన్ని జిల్లా కలెక్టర్..ఏపీఎన్జీజీవో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి జండా ఊపి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ఈ నెల 5, 6 రెండు రోజులు మహిళా ఉద్యోగులు తమ రోజువారి విధులను పక్కనపెట్టి వయసుతో సంబంధం లేకుండా అందరూ ఈ ఆటల పోటీలలో పూర్తిగా నిమగ్నం కావాలన్నారు. ఏపీఎన్జీజీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో మహిళాలు ఉత్సాహంగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. నిత్యం కార్యాలయాల్లోని విధులు, కుటుంబ బాధ్యతలతో మహిళలు ఒత్తిడికి గురవుతూ ఉంటారన్నారు. మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు ఇటువంటి క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడతాయని ఆయన తెలిపారు. శారీరకంగా బలంగా ఉన్నప్పుడే సరైన నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం



ఉంటుందన్నారు. ప్రతి కుటుంబంలోని ఒక వర్కింగ్ ఉమెన్ ఉంటే ఆ కుటుంబం ఆర్థికంగానే కాకుండా ఇతర విషయాల్లోనూ సంతోషంగా ఉంటుందన్నారు. ఇతర జిల్లాల్లోని లేని మంచి సంస్కృతిని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏపీఎన్జీజీవో అసోసియేషన్ ప్రతినిధులు అమలు చేయడం అభినందనీయమన్నారు. ఈ క్రీడా పోటీలను భవిష్యత్తులను కొనసాగించేలా అసోసియేషన్ ప్రతినిధులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.లావణ్య కుమారి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర కీలకమైనదన్నారు. మహిళలు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉన్నప్పుడే తమ కుటుంబాలను, ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించగలరని ఆమె తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏపీఎన్జీజీవో అసోసియేషన్ అధ్యక్షులు జి.రామ్మోహన్ రావు మాట్లాడుతూ 2019 నుంచి మహిళా దినోత్సవం పురస్కరించుకుని మహిళా ఉద్యోగులకు క్రీడా



పోటీలు నిర్వహించడం ప్రారంభించామన్నారు. కొవిడ్ కారణంగా రెండు సంవత్సరాలు ఈ క్రీడా పోటీలు నిర్వహించలేదని ఆయన తెలిపారు. రెండు రోజులపాటు జరిగే ఈ క్రీడా పోటీల్లో 12 రకాల వివిధ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని మహిళా ఉద్యోగులను ప్రోత్సహిస్తూ ఈ స్పోర్ట్స్ మీట్ లో మహిళా ఉద్యోగులందరూ పాల్గొనేలా రెండు రోజులు ప్రత్యేకంగా సెలవు మంజూరు చేసినందుకు ఆయన ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏపీఎన్జీజీవో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పీ. శ్రీనివాసు, జిల్లా కార్యదర్శి పి. వెంకటకృష్ణ, ఏపీఎన్జీజీవో అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఎ.రామానాయుడు, బి.ఆశీర్వాదం, మహిళా విభాగం చైర్ పర్సన్ బి.సుజాత, జిల్లా కోశాధికారి వై. పద్మ మీనాక్షి, మహిళా విభాగం కన్వీనర్ ఎ.దేవి, వివిధ శాఖల ఉద్యోగుల అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సింగల్ డెస్క్ విధానం కింద పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం

కాకినాడ, మార్చి 5 (నిజం ప్రతినిధి):జిల్లాలో సింగిల్ డెస్క్ విధానం కింద పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తల నుంచి అందిన ధరఖాస్తులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ(డీఐఈపీసీ) సమావేశం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధ్యక్షతన జరిగింది. సింగిల్ డెస్క్ విధానం క్రింద గడచిన త్రైమాస కాలంలో అందిన ధరఖాస్తుల పరిష్కారం, చిన్న, మద్య తరహా పరిశ్రమల ప్రోత్సాహనికి వివిధ రాయితీల మంజూరు, ఎంఎస్ఎంఈ సర్వే, పీఎం విశ్వకర్మ యోజన, క్లస్టర్ డెవలప్మెంట్ వంటి అంశాలపై జిల్లా కలెక్టర్..పరిశ్రమలు, ఫ్యాక్టర్స్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, గ్రౌండ్ వాటర్, సాంఘిక సంక్షేమం, అగ్నిమాపక, ఏపీఐఐసీ తదితర శాఖల అధికారులు సమీక్షించి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత త్రైమాస కాలంలో వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతులు కోరుతూ మొత్తం 36 ధరఖాస్తులు అందగా, సింగిల్ డెస్క్ విధానంలో ఆయా శాఖల ద్వారా 29 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేశామని, 7 ధరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయన్నారు. పరిశీలనలో ఉన్న ధరఖాస్తులన్నిటిపై నిర్ధిష్ట గడువు లోపు తగిన




పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.చిన్న, మద్యతరహా పరిశ్రమల ప్రోత్సాహం కొరకు పెట్టుబడి రాయితీ , పావలవడ్డీ, విద్యుత్, సేల్ టాక్స్, తదితర రాయితీల క్రింద జిల్లాలో ఉత్పాదన, సేవా రంగాల్లోని 46 యూనిట్లకు మొత్తం రూ.4 కోట్ల 88 లక్షల విలువైన రాయితీ ప్రయోజనాల జారీకి కమిటీ ఆమోదించిందన్నారు. ఎంఎస్ఎంఈ క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం ద్వారా జిల్లాలో అర్హత కలిగిన క్లస్టర్ లు త్వరితగతిన ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎంఎస్ఎంఈ సర్వేను నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు



అమలు చేస్తున్న వివిధ పథకాల లబ్ధి, రాయితీల వివరాలు, జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా చేపడుతున్న వివిధ కార్యక్రమాలతో రూపొందించిన బ్రోచర్ ను జిల్లా కలెక్టర్.. అధికారులతో కలిసి ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జీఎం సీహెచ్.గణపతి, డిప్యూటీ ఛీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ డి.రాధాకృష్ణ, రవాణా శాఖా అధికారి జివి.శివ ప్రసాద్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎ. రమణా రెడ్డి, సాంఘిక సంక్షేమశాఖ ఇన్చార్జి డీడీ జి. శ్రీనివాసరావు, గ్రౌండ్ వాటర్ డీడీ రాధాకృష్ణ, జిల్లా అగ్నిమాపక ఇతర శాఖల జిల్లా అధికారులు, పరిశ్రమల శాఖ సిబ్బంది సూరేశ్, విజయ్ కుమార్, సందీప్, వివిధ అసోసియేషన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# జిల్లాలో ఇంటర్ మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమలు

**- జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్5, (నిజం న్యూస్)ఈ నెల 05 వ తేది నుండి 22 వరకు జరగనున్న ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్, ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో 20 పరీక్షా కేంద్రాలలో 6995 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాల వద్ద 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, మరియు చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని అన్నారు. పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 200 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని అన్నారు. పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు,వాలెట్లు,వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పలీసువారికిసహకరించగలరనిపేర్కొన్నారు. ఇది ఇలా ఉండగా, ఇంటర్మీడియట్ స్టూడెంట్ పరీక్షా కేంద్రానికి చేరుకోవడం లేట్ కావడం వల్ల తానే స్వ యంగా తన పోలీసు వాహన%శీ%లో తీసుకువెళ్లి సరైన సమ యానికి పరీక్షా కేంద్రానికి చేరవేసిన మహబూబాబాద్ టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్.

# జైల్లో తక్కువ, బెయిల్ పై బయట ఉండే సీబీఐ దత్త పుత్రుడు జగన్

**- నాడు జగన్ పరదాల్లో... నేడు పవన్ ప్రజల్లో**
**- పవన్ కళ్యాణ్‌ను విమర్శించే స్థాయి జగన్‌కు లేదు**
**- జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మార్చి: 5చిలకలూరిపేట: జైల్లో తక్కువ బెయిల్ మీద బయట ఎక్కువ ఉండే 420, క్రిమినల్, సీబీఐ దత్తపుత్రుడు జగన్, జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను విమర్శించటం అంటే సూర్యుడిపై ఉమ్మి వేయడమేనని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల బాలాజి మాట్లాడుతూ పవన్ కల్యాణ్ పై జగన్ "ఆ మనిషి కార్పొరేటర్‌కు ఎక్కువ, ఎమ్మెల్యేకు తక్కువ" అంటూ మాట్లాడటం జగన్ అహంకారానికి పరాకాష్ట అని, అందుకే ప్రజలు ఆపార్టీకి 11 సీట్లు ఇచ్చి, కనీసం ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారని వెల్లడించారు. ప్రజల్లో పవన్‌కళ్యాణ్..పరదాల్లోఉన్న జగన్..కూటమి ప్రభుత్వం ఏర్పాటులో కీలక పాత్ర పోషించి, డిప్యూటీ సీఎం గా ప్రజా రంజక పాలన అందిస్తున్న పవన్ కళ్యాణ్‌పై జగన్ వ్యాఖ్యలు ఆయన దిగజారుడు తనానికి నిదర్శమని బాలాజి అభివర్ణించారు. సార్వత్రిక ఎన్నికల్లో వంద శాతం స్ట్రైక్ రేట్ తో పోటీ చేసిన 21 శాసనసభ స్థానాలు, రెండు పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకున్న జనసేనాని పవన్‌కళ్యాణ్‌ను విమర్శించే అర్హత జగన్‌కు ఉందా అని ప్రశ్నించారు. నాడు పరదాల్లో దాక్కొని జగన్ పరిపాలన కొనసాగిస్తే.. నిత్యం ప్రజల మధ్య ఉంటూ పవన్ కళ్యాణ్ నూతన చరిత్రను లిఖిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో జగన్ పవన్‌ను అసెంబ్లీగేటు దాటనివ్వను అంటూ చెప్పించారని, ప్రస్తుతం జగన్‌నే అసెంబ్లీకి రాకుండా వీధి నాటకాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇలాంటి అనుచిత వ్యక్తిగత



వ్యాఖ్యల వల్ల 150 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయారన్న ఇంగిత జ్ఞానం ఉండాలని హితవు పలికారు. కోర్టు అనుమతి లేకుండా పక్క దేశం కూడా పోలేని జగన్ .. ప్రజాదరణతో కొత్త చరిత్ర సృష్టించిన పవన్ కళ్యాణ్‌ను విమర్శించే స్థాయి లేదన్నారు.

# కూటమి ఎమ్మెల్సీ ఎన్నికల గెలుపు ప్రజా విజయం : మాజీ మంత్రి ప్రత్తిపాటి...

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్)మార్చి: రాజేంద్రప్రసాద్, రాజశేఖర్ విజయం కూటమిప్రభుత్వంపై ప్రజలకున్న నమ్మకం, విశ్వాసానికి నిదర్శనం : ప్రత్తిపాటి.బ్యాలెట్ ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులు విజయం సాధించడం, పట్టభద్రులు తమ ప్రభుత్వాన్ని ఆదరించడం శుభపరిణామం : పుల్లారావు.కూటమిప్రభుత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకం, విశ్వాసం తగ్గలేదని చెప్పడానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే నిదర్శనం. పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి కృష్ణా-గుంటూరు అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్, రాజశేఖర్ విజయం సాధించడం సంతోషంగా ఉంది. 82వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో ఆలపాటికి పట్టభద్రులు పట్టం కట్టడం..



ప్రభుత్వంపై వారికున్న అచంచల నమ్మకాన్ని తెలియచేస్తోంది. పెద్దల సభలో ఆలపాటి ప్రజాసమస్యల పరిష్కారానికి తగిన కృషి చేస్తాడని నమ్ముతున్నాం. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా కూటమి బలపరిచిన శ్రీనివాసులు నాయుడు విజయం సాధించారు. ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్ర అభ్యర్థిగా గెలిచిన రాజశేఖర్ కు అభినందనలు. బ్యాలెట్ ఓటింగ్ లోనూ కూటమి అభ్యర్థులే విజయం సాధించడం, పట్టభద్రులు తమ ప్రభుత్వాన్ని ఎంతగానో ఆదరించడం శుభపరిణామం. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

# గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాల అండ్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన ఎస్సై బి. ప్రవీణ్



వరంగల్ ప్రతినిధి మార్చి 5 నిజం చెపుతా%శీ% వరంగల్ పర్వతగిరి గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాల అండ్ కళాశాల యందు ఈరోజు ఇంటర్మీడియట్ మొదటి పరీక్ష ప్రారంభం సందర్భంగా పరీక్ష కేంద్రాన్ని పర్వతగిరి ఎస్సై బి. ప్రవీణ్ సందర్శించి ఎగ్జామ్ రాస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్ష కేంద్రంలోని ఉపాధ్యాయ బృందమును అడిగి తెలుసుకున్నారు పరీక్ష రాస్తున్న విద్యార్థులు పరీక్షలు బాగా రాసి ఉపాధ్యాయ బృందానికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు. ఈరోజు తేదీ. 05-03-025 నుండి ఈనెల తేదీ.25-03-2025తారీకు లాస్ట్ ఎగ్జామ్ వరకు విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా పరీక్ష కేంద్రాలను ఎండాకాలంలో దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు పరీక్ష కేంద్రాల వద్ద త్రాగునీరు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేస్తామని విద్యార్థులు కష్టపడి చదువుకొని పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలని పర్వతగిరి ఎస్సై బి ప్రవీణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో నిజం చెప్తాతా%శీ% పత్రిక జిల్లా రిపోర్టర్ పసునూరి భాస్కర్ పరీక్ష కేంద్రం వద్ద ఇంటర్మీడియట్ పరీక్ష రాస్తున్న విద్యార్థిని విద్యార్థులు ఒత్తిడి ఆందోళనకు గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ప్రతి ఒక్కరూ మంచి ఫలితాలు సాధించాలని ఈ పరీక్షల సమయంలో మంచిగా చదువుకొని మంచి మార్కులు తెచ్చుకోవాలని అన్నారు మరియు పర్వతగిరి గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాల అండ్ కళాశాల ఉపాధ్యాయ బృందం మరియు ప్రత్యేకంగా పేరెంట్స్ కమిటీ ద్వారా ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థుల ను కలిసి విద్యార్థులకు పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలని అన్నారు

# రబీ సీజన్ ధాన్య సేకరణ ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలి

**- జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా**

కాకినాడ, మార్చి 5 (నిజం ప్రతినిధి)జిల్లాలో రబీ-2024-25 నుకు సంబంధించి ధాన్యం సేకరణ ప్రక్రియను ప్రణాళికబద్ధంగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. రబీ సీజన్ ధాన్యం సేకరణకు అనుసరించాల్సిన విధానాలపై రెవెన్యూ, వ్యవసాయం, పౌరసరఫరాలు, మార్కెటింగ్, సహకార, ట్రాన్స్ పోర్ట్, లీగల్ మెట్రాలజీ, భారత ఆహార సంస్థ అధికారులు, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులతో బుధవారం కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా జిల్లా ధాన్యం కొనుగోలు కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో సాగు విస్తీర్ణం, దిగుబడి అంచనా, ధాన్యం సేకరణ కేంద్రాలు, సీఎంఆర్ రైస్, కనీస మద్దతు ధర వంటి అంశాలపై జేసీ.. అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు ప్రణాళికాబద్ధంగా పని చేయాలన్నారు. ఇందుకు రెవెన్యూ, వ్యవసాయం, పౌరసరఫరాలు, మార్కెటింగ్, ట్రాన్స్ పోర్ట్ ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన తెలిపారు. ఈ రబీ సీజన్లో 5.79 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అంచనాకు గాను, స్థానిక వినియోగం నిమిత్తం 0.44 లక్షల మెట్రిక్ టన్నులు పోను సుమారు 5.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్ కు రానుందని తెలియజేశారు. ఇందులో మిల్లర్ల ద్వారా సుమారుగా 1.88 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయగా మిగిలిన 3.46 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పౌరసరఫరాల సంస్థ ద్వారా సేకరించవలసి ఉంటుందని జేసీ వివరించారు. ఇందుకు అవసరమైన సంఖ్యలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రబీ- 2025 సీజన్‌లో గ్రేడ్ ఏ రకం ధాన్యం క్వింటాకు రూ.2,320 (75 కేజీలకు రూ.1,740), సాధారణ రకం క్వింటాకు రూ.2,300 (75 కేజీలకు రూ.1,725) లుగా రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరలను నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని రైస్ మిల్లర్లు ధాన్యం సేకరణలో ప్రభుత్వ అధికారులతో సహకరించాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా మిల్లర్ల ప్రతినిధులను కోరారు. సమావేశంలో కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ మల్లి



బాబు, కె.శ్రీరమణి, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ ఎం.దేవాల నాయక్‌బీ జిల్లా పౌరసరఫరాల అధికారి ఆర్ఎస్ఎస్ సత్యనారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ జేడీ ఎన్ విజయ్ కుమార్, మార్కెటింగ్ ఏడి కేఆర్ఆర్.నాగేశ్వరరావు, సహకార, ట్రాన్స్ పోర్ట్, లీగల్ మెట్రాలజీ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అలయన్స్ ఫౌండేషన్ ప్రారంభించిన మేనేజింగ్ డైరెక్టర్ అల్లు కృష్ణారెడ్డి



వరంగల్ ప్రతినిధి మార్చి 5 నిజం చెప్తాతా%శీ% వరంగల్ అలయన్స్ ఫౌండేషన్ ప్రారంభించిన మేనేజింగ్ డైరెక్టర్ అల్లం కృష్ణారెడ్డి మాట్లాడుతూ పీఎంఈజిపి ద్వారా చదువుకున్న నిరుద్యోగులు ఉద్యోగం లేక ఖాళీగా ఉన్న వారి కోసం ఈ సంక్షేమ పథకాలు తీసుకు రావడం జరిగింది గ్రామీణ ప్రాంతాలలో ఉంటున్న వారికి చిన్న కుటీర పరిశ్రమల ద్వారా పది లక్షల నుండి కోటి రూపాయల దాకా దుకాణ అలయన్స్ ఫౌండేషన్ ద్వారా బ్యాంకుల వారితో కన్సల్ట లోన్స్ ఇప్పియడం జరుగుతుంది ఏ కులాలు రాజకీయ అతీతంగా కాకుండా అలయన్స్ ఫౌండేషన్లో మీరు భాగస్వాములై స్వదినియోగం చేసుకోవాలి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జనరల్ ఫిజికల్ అండ్ కాస్ట్ వారందరూ లోనికి అర్హులు పౌండేషన్ ద్వారా అన్ని లోన్స్ సబ్సిడీ ద్వారా ఇవ్వడం జరుగుతుంది. దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కృష్ణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ డిప్యూటీ చైర్మన్ కె రాములు బిజెపి మాజీ ప్రెసిడెంట్ రావు పద్మ బిజెపి డిస్టిక్ ప్రెసిడెంట్ సంతోష్ రెడ్డి జక్కుల రజిత 55 వ డివిజన్ కార్పొరేటర్ అలయన్స్ ఫౌండేషన్ డిస్టిక్ ఆఫీసర్ కే శ్రీనివాస్ అన్ని మండలాల ఎంహెచ్ఓ సుమన్ శ్రీనివాస్ అనిల్ తదితరులు పాల్గొనడం జరిగింది

# మహాత్మా జ్యోతిబా ఫూలే బాలికల గురుకులానికి లీడ్ లైబ్రరీ పుస్తకాలు అందజేత...

**- బాలికల అభివృద్ధి విద్యతోనే సాధ్యం**
**- ఎన్ని ఆటంకాలు ఎదురైనా చదువు కొనసాగించాలి**
**-ప్రముఖ కవి, గ్రంథాలయ ఉద్యమకర్త కాసుల రవికుమార్**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మార్చి 5(నిజం న్యూస్ )నర్సంపేటలోని మహాత్మా జ్యోతిబా ఫూలే బాలికల గురుకులం విద్యార్థులకు లీడ్ లైబ్రరీ మరియు లీడ్ గ్రామీణ గ్రంథాలయాల వ్యవస్థాపకులు కాసుల రవికుమార్, శోభారాణి దంపతులు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కవి, గ్రంథాలయ ఉద్యమకర్త కాసుల రవికుమార్ మాట్లాడుతూ బాలికల అభివృద్ధి విద్యతోనే సాధ్యమవుతుందని, ఎన్ని ఆటంకాలు ఎదురైనా చదువును కొనసాగించాలని ఆయన కోరారు. పుస్తక పఠనాన్ని అలవాటుగా చేసుకోవాలని అన్నారు. జీవితంలో విజయం సాధించిన మహిళామణుల చరిత్రలను అధ్యయనం చేయాలని వారి అడుగుజాడల్లో నడవాలని అన్నారు. పేదరికాన్ని



అధిగమించి విజేతలుగా నిలిచిన ఎందరో మంది విజయగాథలను ఆయన వివరించారు. కాసుల శోభారాణి మాట్లాడుతూ విద్యార్థులకు అందించిన ఈ 250 పుస్తకాలను సద్వినియోగం చేసుకుంటే త్వరలో మరిన్ని పుస్తకాలను అందిస్తామని అన్నారు. రానున్న రోజుల్లో 'బెస్ట్ రీడర్స్' అవార్డును కూడా పాఠశాల విద్యార్థులకు అందిస్తామని ఆమె తెలిపారు. చదువుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు



వారు పుస్తకాలను బహుమతిగా అందించారు. పాఠశాల ఇంఛార్జ్ ప్రిన్సిపల్ శ్రీ ప్రియ రమ మాట్లాడుతూ ఎంతో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పాఠశాలకు పుస్తకాలు అందజేసిన రవికుమార్, శోభారాణి దంపతులను అభినందించి, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ అనూష, టీచర్స్ శోభారాణి, సంధ్య, యాకూబీ, జ్యోతి, అశ్విని, రవళి, అలేఖ్య, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# భావితరాల కోసం మొక్కలు నాటుదాం...

**- నాడు ఒక మొక్క నాటుతే నేడు అది వృక్షమై మనకు ఆక్సిజన్ ఇస్తుంది.**
**- మొక్కల సంరక్షకుడు, దైద వెంకన్న.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 5,( నిజం న్యూస్)ఖమ్మం జిల్లా కేంద్రంలో మంగళవారం రాత్రి వాసవి గార్డెన్ (ఏసి కళ్యాణ మండపము) డాబాల బజార్ లో పర్యావరణ మిత్ర అవార్డు గ్రహీత కడవెండి వేణుగోపాల్.అరుణ కుమారి కుమారుడు శ్రీ చక్రధర్.హాసిక వివాహ రీసెప్షన్ కార్యక్రమంలో నూతన దంపతులను ఆశీర్వదించి మొక్కను అందించిన హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న. ఈ కార్యక్రమనికి వచ్చిన పద్మశ్రీ రామయ్యా దంపతులకు స్వాగతం పలుకుతూ వారికి మొక్కలు అందించిన పర్యావరణ ప్రేమికులు.ఈ కార్యక్రమాన్ని పురష్కరించుకుని వెంకన్న మాట్లాడుతూ.ఈ పెళ్ళి వేడుకల్లో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రకృతి ప్రేమికులు అందరు పాల్గొన్నారు. మా అందరి కోరిక ఒక్కటే రాబోయే భావితరాల కోసం మొక్కలు నాటుతున్నము. అలాగే ఈ పెళ్లికి వచ్చిన ప్రతి ఒక్కరికీ కడియం నుంచి తెప్పించిన పూల. పండ్ల మొక్కలు ఒకటి నుంచి మూడు మొక్కలు జ్యూట్ బ్యాగులో పెట్టి వేయ్యి మొక్కలు అందించారు. వేణు గోపాల్ ప్లాస్టిక్ వద్దొద్దని కొన్ని సంవత్సరాలుగా తన వంతు కృషి చేస్తున్నారాని దీనిలో భాగంగానే ఈ జ్యూట్ బ్యాగులు ఇచ్చినట్లు అన్నారు. ఈ పెళ్ళిలో వెయ్యి మొక్కలతో స్వాగతం పలికాయి.అలాగే పర్యావరణన్ని రక్షించాలని నేస్ అవర్ కల్పించేందుకు ఒక స్టేజి సాపరేటుగా వేసి.వరి తోరణాలతో.మొక్కజొన్న కాంక్కులతో చేసిన డెకరేషన్ కనువిందు చేశాయి. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రకృతి ప్రేమికులు పాల్గొన్నారు.

## కంపు కొడుతున్న గ్రామాలు పారిశుద్ధ్య కార్మికులకు చెల్లించని వేతనాలు




గోపాల్పేట్ మండల్ రిపోర్టర్ తేదీ 5 బుధవారం (నిజం చెబుతాం)గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు చెల్లించలేదని గోపాల్పేట మండలంలోని అన్ని గ్రామా ల పారిశుద్ధ కార్మికులు బంద్ చేపట్టారు కార్మికులకు నెలనెలా వేతనాలు చెల్లించని యెడల వారి జీవితం దుర్భరమైన స్థితిలో కొనసాగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి నెల నెలా వేతనాలు చెల్లించాలని పారిశుద్ధ కార్మికులు కోరుకుంటున్నారు.

## అంతిమ యాత్రలో పాల్గొన్న ప్రభుత్వ విప్



చందుర్తి మార్చి5(నిజం న్యూస్): వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ (లడ్డు) తండ్రి న్యాత రాజయ్య మరణించగా బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ వారి భౌతికాయానికి నివాళు లు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు... వారి అంతిమయాత్రలో పాల్గొన్నారు.. వారి మరణం బాధాకరమని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు..

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి..



**- చర్ల పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన : అడిషనల్ ఎస్పీ పరితోష్ పంకజ**

మార్చి 5 (నిజం న్యూస్)చర్ల:క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే యువత ప్రతిభను బయటకు తీసుకొచ్చేందుకు చర్ల పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంట్ ఆయన ప్రారంభించారు. •ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు.చాలా మంది రక రకాల కారణాలతో చదువును మధ్యలోనే ఆపేసి పనులు చేసుకుంటూ బ్రతుకుతున్నారని అన్నారు.చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తూ తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకొచ్చి ప్రత్యేక గుర్తింపు సాధించాలని సూచించారు.క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని,గెలుపోటములు సహజమని అన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో పుట్టి పెరిగి ఇటీవల మహిళల క్రికెట్లో తనదైన శైలిలో ప్రతిభను కనబరిచి టీమ్ ఇండియా వరల్డ్ కప్ సాధించేలా కృషి చేసిన గొంగిడి త్రిష ను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువత వారి ప్రతిభను చాటుకునేందుకుకు జిల్లా ఎస్పీ గారి సారధ్యంలో ఇలాంటి కార్యక్రమాలు ఇంకేముంది సైతం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.విద్య,వైద్యం మరియు రవాణా వంటి సౌకర్యాలను కల్పించేందుకు ఏజెన్సీ ప్రాంత ప్రజల కోసం జిల్లా పోలీసు శాఖ ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు.ఈ అవకాశాలను ప్రతి ఒక్కరు అందిపుచ్చుకోవాలి కోరారు ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్,ఐపిఎస్,చర్ల సిఐ రాజు వర్మ, ఎస్సైలు నర్సిరెడ్డి విజయప్రతాప్ రెడ్డి, కేశవ్ తదితరులు






# అనధికార లే ఔట్ల క్రమబద్ధికరణ...



**- ఈ నెల 31వ తేదీలోగా చేసుకుంటే 25 శాతం రాయితీ, ఈ అవకాశాన్ని**
**- సద్వినియోగం చేసుకోవాలి. కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 5, (నిజం న్యూస్)అనధికార లే ఔట్ల క్రమబద్ధికరణకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని, ఈ నెల 31వ తేదీలోగా చేసుకుంటే 25 శాతం రాయితీ ఇస్తుందని జిల్లాలోని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని,క్షేత్రస్థాయిలో ప్రజలందరికీ ఈ అవకాశం తెలిసే విధంగా ప్రచారం టామ్ టామ్, నిర్వహించాలని అధికారులకు సూచించారు,జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో (స్థానిక సంస్థల,) (రెవెన్యూ )అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీరబ్రహ్మాచారి, సంబంధిత అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్ %-% 2020 క్రింద రాష్ట్ర వ్యాప్తంగా దరఖాస్తులు వచ్చాయని. గత సెప్టెంబర్ 2024 లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం కొన్ని దరఖాస్తుల క్రమబద్ధీకరణ అయింది. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుంది. ఎల్ఆర్ఎస్ ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుము చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని తెలిపారు. లక్షా 90 వేల వరకు ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఆమోదించే వాటికి మార్చి 31వ తేదీ వరకు క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుములో 25% మినహాయింపు ఉంటుందన్నారు. సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణీత నమూనాలో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరిస్తారన్నారు.ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవాలి. ఈ నెల 31వ తేదీ వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాన్నారు,2020 సంవత్సరంలో రూ 1000/- కట్టి ఎల్ఆర్ఎస్ లో దరఖాస్తు చేసుకున్న వారి అర్జీల పరిశీలన ప్రారంభమైంది. తమ ప్లాటు రెగ్యులరైజ్ చేసుకునే వారికి ప్లాటు రిజిస్ట్రేషన్ చేసుకున్న వాటి వాల్యుయేషన్ ప్రకారం ఎల్ఆర్ఎస్లో దరఖాస్తు ఫీజు వేస్తారు. దీంతో ఎల్ఆర్ఎస్లో దరఖాస్తు చేసుకున్న వారికి లాభం జరుగుతుంది. 2020 సంవత్సరంలో అప్లికేషన్ చేసుకున్నవారు, తమ తమ పురపాలక, సంబంధిత కార్యాలయాల్లో సంప్రదించి తమ ప్లాటును రెగ్యులైజ్ చేసుకోగలరన్నారు.అనధికార లే ఔట్ల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఏమైనా అనుమానాలు, ఇబ్బందులు ఎదురైతే సంబందిత మునిసిపల్, గ్రామపంచాయతీ కార్యాలయాలలోని హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని, జిల్లాలోని అర్హులైన వారందరూ గడువులోగా తమ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో జెడ్పీ సి.ఈ.ఓ పురుషోత్తం,డి.పి.ఓ హరిప్రసాద్, జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి, సాయి కిరణ్, మునిసిపాలిటీల కమిషనర్లు, మండలాల డిప్యూటీ తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమస్యలపై "సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సెల్ సర్వీస్"పోరాటం చేస్తుంది...

**- జిల్లాలో ఉన్న సమస్యలపై జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించాలని చూస్తాం.**
**- మానవ హక్కుల ఉల్లంఘన, బాండెడ్ లేబర్స్, చైల్డ్ లేబర్స్, ను గుర్తించి ఉన్నతాధికారుల ద్వారా, న్యాయస్థానాల ద్వారా వారికి న్యాయం జరిపిస్తా%శీ.**
**%- ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ వాటిని ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తూ సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేస్తా%శీ% రావూరి రామచంద్రయ్య,**
**- "సివిల్ ప్రొడక్షన్ లీగల్ సేల్ సర్వీస్"రాష్ట్ర ఇంచార్జ్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 5, (నిజం న్యూస్)జిల్లాలలో ఉన్న సమస్యలపై జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగు న్యాయం జరిపిస్తా మనీ "సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సెల్ సర్వీస్" రాష్ట్ర ఇన్చార్జి రావూరి రామచంద్రయ్య "నిజం "పత్రికా ప్రతినిధికి తెలిపారు. ఈనెల 1వ తేదీన "సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సేల్ సర్వీస్ "తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జిగా నేషనల్ ప్రెసిడెంట్ సయ్యద్ అబ్దుల్ కరీం ద్వారా నియామక ఉత్తర్వులు అందుకున్నా నని రావూరి రామచంద్రయ్య అన్నారు. ప్రతి విషయంలో జిల్లాలో ఉన్న అధికారుల కు సమస్యలను వివరిస్తూ వారి ద్వారా ఆ సమస్యలకు పరిష్కారం చూపిస్తామని, ఒకవేళ వారి ద్వారా కూడా కాకపోతే న్యాయస్థానాలను ఆశ్రయించి న్యాయం జరిపిస్తామని రామచంద్రయ్య అన్నారు. ఆంటీ నేషనల్ ఆక్టివిటీస్, స్మగ్లింగ్, ఫేక్ కరెన్సీ, బాండెడ్ లేబర్స్. చైల్డ్ లేబర్స్, హ్యూమన్ రైట్స్, సిటిజెన్ రైట్స్, ఎడ్యుకేషన్ రైట్స్, చైల్డ్ రైట్స్, లేబర్ రైట్స్, ఉమెన్ రైట్స్, రెడ్ లైట్ ఏరియా, ఫండమెంటల్ రైట్స్, సీనియర్ సిటిజన్ రైట్స్, డిజబులిటీ రైట్స్, కన్స్యూమర్ రైట్స్, క్రైమ్ కరప్షన్ లాంటివి గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులకు తెలిపి వారి ద్వారా సమస్యలను పరిష్కారా నీకి" సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సెల్ సర్వీసు" పనిచేస్తుందని తెలిపారు. ఎంతటి తీవ్రమైన, జటిలమైన సమస్యలైనా ఇండియన్ కాన్స్టిట్యూషన్, బై" లా" ద్వారాపరిష్కరింపబడతాయని రావూరి రామచంద్రయ్య తెలిపారు.

# పసి బాలుడి వేదనకు స్పందించిన పోలీసు హృదయం

**- సవతి తల్లి వేధింపులతో పోలీసులను ఆశ్రయించిన బాలుడు**
**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 05 (నిజం చెపుతాం)పసి బాలుడి వేదనను పోలీసు హృదయం ప్రేమతో ఆదరించి అక్కున చేర్చుకున్న ఘటన వనపర్తి జిల్లాలో వెలుగులోకి వచ్చింది.సవతి తల్లి పెట్టే బాధలను మనసు నుండి బయటికి రానీయకుండా భరిస్తున్న ఒక బాలుడిని వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ చేరదీసి అతని భద్రతకు భరోసా కల్పించారు.వివరాలలోకి వెళితే....పెబ్బేరు మండలం సూగూరు గ్రామానికి చెందిన గొల్ల నరసింహ వనితల కుమారుడు (9).వనిత అనారోగ్యంతో రెండేళ్ల కిందట మరణించగా పెద్దల బలవంతంపై నరసింహకు సమీప బంధువైన లక్ష్మిని రెండవ పెళ్ళి చేసుకున్నాడు.పెళ్ళైన కొత్తలో లక్ష్మి బాలున్ని బాగానే చూసుకునేది. కాలం గడిచేకొద్దీ కక్ష సాదింపుకు పాల్పడడం ప్రారంభించింది. చీటికీ మాటికి ఎవరూ లేని సమయంలో శారీరకంగా చిత్ర హింసలకు గుర్తుచేస్తూ నరకం చూపడం మొదలు పెట్టింది. ఏదో ఒక సాకుతో చిన్న విషయానికి చాటు మాటుగా తిట్టడం కొట్టడం అతని సవతి తల్లి శారీరకంగా హింస పెడుతూ అతనికి నిప్పులో కాల్చిన సలాకితో అతని తొడలు కాల్చినది ఆ విషయం ఆ బాలుడు తండ్రికి చెప్పినా ఆమె అరాచకానికి అడ్డుకట్ట వేయలేకపోయాడు.మంగళవారం రోజు బాలుడిని అకారణంగా ఆమె చితకబాధగా ఆ విషయాన్ని ఆ అబ్బాయి తన మేనమామ రామచంద్రయ్యకు ఫోన్ ద్వారా తెలిపాడు. రామచంద్రయ్య బాలుని తీసుకొని జిల్లా కేంద్రంలోని ఎస్పీ ఆఫిస్ కు చేరుకున్నాడు.ఆ అబ్బాయికి సంబంధించిన వృత్తాంతమంతా రామచంద్రయ్య ఎస్పీ కి వివరించాడు.దెబ్బలను గుర్తుకు తెచ్చుకుని ఏడుస్తున్న బాలున్ని ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ చేరదీసి అల్పాహారాన్ని అందజేసి ఊరడించారు. అనంతరం ఎస్పీ తనతో పాటు నివాసగృహానికి తీసుకెళ్లి భోజనం చేయించి కొద్దిసేపైనా తర్వాత అతని ద్వారా జరిగిన సమాచారమంతా రాబట్టారు. సవతి తల్లి పెడుతున్న బాధలను ,ఆ పసి హృదయం భరించిన తీరును విన్న ఎస్పీ చలించి పోయారు. వెంటనే ఆ అబ్బాయిని జిల్లా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ జిల్లా అధికారి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి, భరోసా కేంద్రం కోఆర్డినేటర్ల ద్వారా బాలుడు ఎదుర్కొన్న మనోవేదనను, చిత్రహింసల వివరాలను సేకరించాలని వారిని కోరారు. వారి నివేదిక ఆధారంగా నిందితురాలిపై పెబ్బేరు పోలీస్టేషన్లో కేసు నమోదు చట్టపరంగా చర్యలు చర్యలు తీసుకున్నారు. బాలుడు భయం విదేవిధంగా చైతన్యం తీసుకువచ్చి జిల్లాలోని ఏదేని పాఠశాలలో చేర్పిస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు.

# బాలల రక్షణ,బాల్యవివాహాల నిరోధక చట్టం గోడ పత్రిక ఆవిష్కరణ

**- ఏదుల ఎమ్మార్వో మల్లికార్జున్**




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 05 (నిజం చెపుతాం)ఎదుల మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోఈరోజు బాలల రక్షణ గురించి బాల్య వివాహ నిరోధక చట్టం 2006, కేంద్రీయ దత్తత వనరుల సంస్థ ద్వారా పిల్లలను దత్తత తీసుకోవడానికి మార్గాలు, విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం 0 నుండి 14 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యా హక్కు అందించడం బాలల న్యాయ చట్టం 2017 0 నుండి 18 సంవత్సరాల వయసు గల పిల్లల యొక్క రక్షణ మరియు సంరక్షణ గురించి తెలిపే చట్టము, మానవ అక్రమ రవాణా నివారణ చట్టం 1956, గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ నిషేధ చట్టం 1994, బాల కార్మిక నిరోధక చట్టం 1986, పిల్లలపై జరిగే లైంగిక నేరాలు నుండి రక్షించే చట్టం 2012 వంటి వాటి గురించి తెలిపే గోడ పత్రికల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ మాచర్ల రాములు, తహసిల్దారు మల్లికార్జున గర్లు మాట్లాడుతూ బాలల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత 18 సంవత్సరాలు దాటకుండా అమ్మాయికి 21 సంవత్సరాలు దాటకుండా అబ్బాయికి వివాహం చేయరాదు అని ఎక్కడైనా బాల్యవివాహము జరుగుతున్నది అని తెలిస్తే గౌరవ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వారిపై కేసు నమోదు చేయబడుతుంది. తల్లిదండ్రులు పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని చదువు మధ్యలో ఆపేయకుండా చూడాలని ,పిల్లల్ని పనిలో పెట్టుకోవడం కూడా నేరమనితెలియజేశారు. బాలల పైన ఎవరు లైంగిక వేధింపులకు పాల్పడవద్దని అలా చేసినవారికి పోక్సో చట్టం ప్రకారంగా చర్యలు తీసుకుంటారని తెలియజేశారు. పిల్లలకు సంబంధించి ఎటువంటి సమస్యకైనా చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 కి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలల పరిరక్షణ విభాగం సంరక్షణ అధికారి సురేందర్, గిర్దావర్ భాస్కర్ రెడ్డి, సూపరింటెండెంట్ అరుణ, జూనియర్ అసిస్టెంట్లు భరత్, తిరుపతయ్య, పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర,ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నీతి, నిజాయితీకి నిలువెత్తు రూపం ఆయనది...

**- కష్టకాలంలో కూడా కాంగ్రెస్ కార్యకర్తలని కాపాడింది ఆయనే...**
**- వీరన్న విధేయతకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎమ్మెల్సీ ఇచ్చి పట్టం కట్టాలి...**
**- అమెరికా నుంచి మీడియా మిత్రులతో ఫోన్ లో మాట్లాడి ప్రకటన విడుదల చేసిన పరిమి శ్రీనివాస్...**



భద్రాచలం మార్చి 5 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు భద్రాచలం మీడియా మిత్రులతో అమెరికా నుంచి ఫోన్ లో మాట్లాడి ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. నీతి నిజాయితీకి నిలువెత్తు రూపం భద్రాచలం మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య ని ఆయన సీనియర్ కాంగ్రెస్ నాయకులని 30 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఒక్క మాటతో తన సొంత నియోజకవర్గమైన ములుగు వదిలిపెట్టి భద్రాచలం వచ్చి పోటీచేసి పది రోజులలో ఎమ్మెల్యేగా గెలిచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ సారథిగా కొనసాగి అప్పుడున్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని ప్రలోభాలు పెట్టిన ఎన్ని ఇబ్బందులు పెట్టిన ఆయన గట్టిగా నిలబడి కాంగ్రెస్ పార్టీ వాదాన్ని కాపాడడమే కాకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు ఏ కష్టమొచ్చినా నేనున్నానని భరోసా ఇస్తూ వారి తరపున బిఆర్ఎస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తూ నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలు అందరిని కాపాడిన గొప్ప గుణం ఆయనది. అటువంటి వ్యక్తి నమ్ముకున్నవారు మోసం చేయడం వల్ల కొన్ని అనివార్య కారణాలవల్ల భద్రాచలంలో ఓడిపోవడం జరిగింది. ఇప్పుడు ఎమ్మెల్యే కోటాల ఎమ్మెల్సీలు వచ్చాయి కాబట్టి నిజమైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సీనియర్ నాయకులు నీతి నిజాయితీపరుడు పొదెం వీరయ్య నీ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రివర్గంలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా భద్రాచలం కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ నుంచి తెలియజేయడం జరిగింది.

# గురుకుల బాలికల పాఠశాలను ఆకస్మిక తనిఖీ

**- ఎంపీ పోరిక బలరాం నాయక్.**



భద్రాచలం మార్చి 5( నిజం చెబుతాం న్యూస్ )ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల /కళాశాల ను ఆకస్మిక తనిఖీ చేసిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్. అనంతరం నేరుగా విద్యార్థులతో ముచ్చటించి, వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకొని రాష్ట్ర గురుకులం కమిషనర్ తో మాట్లాడి సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. నాణ్యమైన ఫుడ్ అందించాలని సిబ్బందికి సూచించారు.40 శాతం డైట్ చార్జీలు, 250 శాతం కాస్మోటిక్ చార్జీలను పెంచింది ఇందిరమ్మ ప్రభుత్వం అని తెలిపారు. పేదోడి పిల్లలు, ధనవంతుల పిల్లల్లా చదవాలి పిలుపునిచ్చారు.

# నకిరేపేట సీతారామ ప్రాజెక్టు కాలువ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మార్చి 5 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల పర్యటనలో భాగంగా ఈరోజు బూర్గంపాడు మండలం నకిరేపేట గ్రామంలో సీతారామ ప్రాజెక్టు కాలువ పనులను పరిశీలించిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమంలో బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గంపూడి కృష్ణా రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాలను పరిశీలించిన, తహసీల్దార్. ఎస్సై




బోనకల్, మార్చి 5. నిజం చెపుతాం:బోనకల్ జూనియర్ కళాశాలలో జరుగుతున్నటువంటి, ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని మండల తహసీల్దార్ అన్నిశెట్టి పున్నం చందర్, కడగండ్ల మధుబాబు ఎస్ఐ, బుధవారం రోజున పరిశీలించారు. వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు అల్ ది బెస్ట్ ఇంటర్మీడియట్ పరీక్షల సమయం కాబట్టి ఎటువంటి వత్తిడికి గురి కాకుండా ప్రతి ఒక్కరూ బాగా చదివి సరైన సమయానికి పరీక్ష కేంద్రాలకు జాగ్రత్త గా వెళ్లి పరీక్షలు బాగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణతా సాదించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. వారి వెంట కళాశాల ప్రిన్సిపల్ నలిని శ్రీ , పోలీస్ సిబ్బంది ఉన్నారు

# పద్మశాలీల జనాభాకు తగినంత రాజకీయ అవకాశాలు బీఎస్పి కల్పిస్తుంది

**- బీఎస్పీ పార్టీ భద్రాచలం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి,చర్ల మండల ఇన్చార్జి సామల ప్రవీణ్**




మార్చి 5(నిజం న్యూస్)చర్ల:పద్మశాలీల జనాభాకు తగిన రాజకీయ అవకాశాలను బీఎస్పీ పార్టీ కల్పిస్తోందని బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి, చర్ల మండల ఇన్చార్జ్ సామల ప్రవీణ్ పేర్కొన్నారు.చర్ల మండల అధ్యక్షులు కొండా కౌశిక్ ఆధ్వర్యంలో ఏర్పాటుపార్టీ ముఖ్య నాయకుల సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలలో 2వ అతిపెద్ద జనాభా కలిగిన పద్మశాలి సామాజిక వర్గానికి రాజకీయ పార్టీలు రాజకీయ అవకాశాలు కల్పించడంలో వైఫల్యం చెందాయని, బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమే పద్మశాలి సామాజిక వర్గానికి జనాభాకు తగినంత రాజకీయ అవకాశాలు కల్పిస్తుందని, అందుకు భద్రాచలం నియోజకవర్గంలో ఉన్న పద్మశాలి సామాజిక వర్గ ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పద్మశాలి సామాజిక వర్గ జనాభాలో ఓట్లల్లో అధికంగా ఉన్నప్పటికీ ఏ రాజకీయ పార్టీ కూడా వారికి రాజకీయ పదవుల్లో పద్మశాలీలను నాయకులుగా తీసుకోవడం లేదని, వారి రాజకీయ ఎదుగుదలకు ఎటువంటి ప్రోత్సాహం అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బహుజన్ సమాజ్ పార్టీ రాజకీయ విధానమైన ""ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంత." అనే నినాదంతో ఏర్పడ్డ రాజకీయ పార్టీ అవడంతో పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన నాకు మండల ఇంచార్జ్ బాధ్యతలు ఇచ్చిందని, అలాగే బహుజన సమాజ్ పార్టీలో ఇతర బీసీ కులాలకు అంతే ప్రాధాన్యత ఇవ్వబోతున్నామని, దానిని అందిపుచ్చుకోవడానికి బీసీ సామాజిక వర్గం అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ కార్యదర్శి చల్లగుండ్ల సతీష్ చౌదరి, ఉపాధ్యక్షులు చెన్నం మోహన్, ప్రధాన కార్యదర్శి ఏకుల వెంకటేశ్వర్లు, కోశాధికారి పంబి కుమారి పాల్గొన్నారు....

# భద్రాచలం మిథిలా స్టేడియంలో జరుగుతున్న పనులు పరిశీలించిన ఎం పీ పోరిక బలరాం నాయక్

**- శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనం ఎం పీ పోరిక బలరాం నాయక్.**

భద్రాచలం మార్చి 5 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ పర్యటనలో భాగంగా భద్రాచలం మిథిలా స్టేడియం లో జరుగుతున్న పనులు పరిశీలించిన మహబూబాద్ పార్లమెంటు మెంబర్ పోరిక బలరాం నాయక్. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనం చేసుకున్న అనంతరం ప్రసాదం నిధులుతో చేపట్టిన మిథిలా స్టేడియం పనులు త్వరితగతిన పూర్తి చేయాల ని వచ్చేనెల దక్షిణ భారతదేశంలోనే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం రాష్ట్రంలో ఘనమైన ఉత్సవం జరుగు సందర్భంగా ఈ యొక్క పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు ఈ పన్నుల యొక్క అలసత్వ వైఖరిని అధికారులకు ఫోన్ చేసి ఎందుకు నత్త నడక నడుస్తున్నాయి అనే విషయాన్ని తెలుసుకున్నారు, శ్రీ రామనవమిని కి పనులు త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు సౌకర్యంగా ఉండే విధంగా చూడాలని కోరారు, శ్రీ సీతారామచంద్ర స్వామి కార్య నిర్వహణ అధికారి ఈవో ని దేవస్థానం అభివృద్ధి కార్యక్రమాలపై విషయాలు అడిగి తెలుసుకున్నారు.అలాగే మల్కనగిరి నుండి పాండురంగాపురం వరకు వస్తున్న రైల్వే లైను,గోదావరి ఇవతల బాగాన భద్రాచలానికి అనుసంధానంగా ఉన్న ప్రాంతంలో రైల్వే జంక్షన్ ఏర్పాటు చేయాలని భారతదేశ ప్రధానమంత్రి మోదీని కోరారు అని తెలియజేశారు.అలాగే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణానికి ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు అధి సంఖ్యలో వచ్చే విధంగా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి ,అలాగే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అలాగే తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి అలాగే పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధికి ఎక్కువ నిధులు మంజూరు ఇవ్వాలని ఈ ప్రాంత ఎంపీగా వారి దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తాండ్ర నరసింహారావు, చింతిరేల రవికుమార్, కురిచేటి శ్రీనివాసు, భూక్యా రంగా, అన్నం రామ్ రెడ్డి, రాచమల్ల రాము, మైనారిటీ నాయకులు అనీఫ్ ఎస్కే



సాబీర్ సాబీర్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి బండారు సుధాకర్ రూప తుమ్మల రాణి కట్టా కళ్యాణి దుమ్ముగూడెం మండలం నుండి లంకా శ్రీనివాసరావు శివ పిలక శ్రీనివాస్ రెడ్డి దర్శి సాంబశివరావు తదితరులు ఎంపీ పర్యటనలో పాల్గొన్నారు.

# డిగ్రీ ఫలితాల్లో సత్తా చాటిన ప్రతిభ కళాశాల విద్యార్థులు

కల్లూరు మార్చ్ 5(నిజం న్యూస్) కాకతీయ యూనివర్సిటీ ప్రకటించిన ఒకటి, మూడు,ఐదవ సెమిస్టర్ డిగ్రీ ఫలితాలలో ప్రతిభ డిగ్రీ కళాశాల, కల్లూరు విద్యార్థిని విద్యార్థులు ప్రతి సబ్జెక్టులో ఓ గ్రేడ్ సాధిస్తూ యూనివర్సిటీ స్థాయిలో ర్యాంకులు పొందుతూ విజయ ఢంకా మ్రోగించారని తెలియజేస్తూ డిగ్రీ ఫైనల్ ఇయర్ ఐదవ సెమిస్టర్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు బీఎస్సీ (బీ జెడ్ సి) గ్రూప్ లో జి. నవ్య 9.01 యూనివర్సిటీ ర్యాంక్, ఎం. గౌతమి 8.85, బిఎస్సీ (యంసిసిఎస్) గ్రూప్ లో ఆర్. ఉమారాణి 8.67, బీకాం( సి ఎ) గ్రూప్ లో ఎస్కె.రఫీ పాషా 7.61, పి. శివశంకర్ 7.35 , బి ఏ (హెచ్ ఈ పి )గ్రూప్ లో ఎండి అఫ్రా 8.51 యూనివర్సిటీ ర్యాంకులు సాధించిన మా విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభ ఎడ్యుకేషనల్ సొసైటీ కల్లూరు సెక్రెటరీ మరియు కరస్పాండెంట్ డాక్టర్ లక్కినేని రఘు , ప్రతిభ విద్యాసంస్థల చైర్మన్ లక్కినేని ప్రసాద్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రామల ప్రసాద్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జి. నాగేశ్వరరావు మరియు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

| | | |
|---|---|---|
|  |  |  |
| R UMARANI, BSC (MCCS) | G.NAVYA, BSC (BZC) | SK RAFI PASHA |
| H.T.NO: 131234008 | H.T.NO:131233005 | B.COM (CA) |
| 8.67 SGPA | 9.01 SGPA | H.T.NO:131232024 |
| | | 7.61 SGPA |

# మిరప పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

**- క్వింటా మిర్చికి 30 వేలు గిట్టుబాటు ధర ఇవ్వాలి...**
**- బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీవో దామోదర్ రావు కి వినతి పత్రం సమర్పణ...**



భద్రాచలం మార్చి 5 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్,మానే రామకృష్ణ పిలుపుమేరకు మిర్చి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ భద్రాచలం మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ రేపాక పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ డివిజన్ అధికారి దామోదర్ రావు,కి వినతి పత్రం.. అందజేశారు.సందర్భంగా మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీలో గోదావరి పరివాహక ప్రాంతంలో మిర్చి ఆదారిత రైతాంగం ఎక్కువగా ఉందని ఆరుగాలం కష్టపడి వరదలకారణంగా నష్టపోయి మిరప పంటను దిగుబడి చేస్తే ప్రభుత్వం మద్దతు ధర ఇవ్వడం లేదని మిర్చికి క్వింటాకు 30 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్, అయినాల రామకృష్ణ,కొండవీటి తమాషాయ్య,కావూరి సీతామహాలక్ష్మి. పితాని భానుప్రసాద్, మురలా డానియల్ ప్రదీప్,ఇమంది నాగేశ్వరరావు,కొలిపాక శివ ప్రియాంక,రాణి, తదితరులు పాల్గొన్నారు.

# క్షయ రహిత సమాజమే లక్ష్యంగా పనిచేయాలి



బోనకల్, మార్చి 5. నిజం చెపుతాం: బోనకల్ మండలం లో గల శాంతి నిలయం నందు మానసిక వికలాంగులకు క్షయ వ్యాధి మోంటాక్స్ పరీక్షలను జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు తన సొంత ఖర్చుతో పరీక్షలు నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూక్షయ వ్యాధిపై అందరూ అవగాహన కలిగి ఉండాలని, వారానికి మించి దగ్గు, ఆకలి లేకపోవడం బరువు తగ్గడం సాయంత్రం జ్వరం రావడం ఇలాంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేయించుకోవాలని, వ్యాధి నిర్ధారణ అయినవారికి ప్రభుత్వమే పూర్తిగా మందులు అందజేస్తుందని తెలియజేశారు . ఈ కార్యక్రమంలోబోనకల్ మండల వైద్యాధికారి ఇ.స్రవంతి, శాంతి నిలయం చైర్మన్ ఆల్ఫీ. ల్యాబ్ టెక్నీషియన్ అజార్, యాకూబ్ సూపర్వైజర్ విజయ్ కుమార్, ట్రీట్మెంట్ సూపర్వైజర్ సందీప్, ల్యాబ్ సూపర్వైజర్ శివ ఆశా కార్యకర్తలు విజయ, దుర్గ తదితరులు పాల్గొన్నారు

# భద్రాద్రి ఫ్లెక్స్ ప్రింటర్స్ అసోషియేషన్ ఎన్నిక

**- అధ్యక్ష కార్యదర్శులుగా.... విజ్జిగిరి రాజా కిరణ్, కొలిపాక నరసింహ స్వామి**
**- భద్రాచలంలో ఈ నెల 8, 9 తేదీలలో ఫ్లెక్స్ ప్రింటింగ్ బంద్**

భద్రాచలం మార్చి 5 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం డివిజన్ ఫ్లెక్స్ ప్రింటర్స్ అసోసియేషన్ ఎన్నిక పట్టణంలోని భూపతిరావు కాలనీలో జరిగిన సమావేశంలో రాష్ట్ర కమిటీ అనుబంధ అసోసియేషన్ను బుధవారం ఏకగ్రీవంగా జరిగింది. అసోసియేష అధ్యక్షుడిగా విజ్జిగిరి రాజా కిరణ్ (కిరణ్ ఫ్లెక్స్), కార్యదర్శిగా కొలిపాక నరసింహ స్వామి (సన్ ఫ్లెక్స్) తో పాటు కార్య వర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, క్యార్యదర్శు లు మాట్లాడుతూ... ఇటీవలే కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఫ్లెక్స్ ప్రింటింగుకి సంబందించిన ముడిసకుల ధరలతో పాటు రవాణా ఖర్చులు విపరీతంగా పెరిగాయన్నారు. దీంతో రాష్ట్ర



అసోసియేషన్ పిలుపు మేరకు ధరలను స్వల్పంగా పెంచడంతో పాటు ఈ విషయం ప్రజకు తెలవడం కొరకు ఈ నెల 8, 9 తేదీలలో భద్రాద్రిలో ఫ్లెక్స్ షాపులను బంద్ చేస్తున్నట్లు ప్రకటించారు. కావున ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు. ఈ సమావేశంలో సభ్యులు రాధాకృష్ణ, సతీష్, నజీర్, విజయ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఇర్ప శ్రీను






మార్చి 5 (నిజం న్యూస్)చర్ల:చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీను నియమితులయ్యారు. ఇందుకు సంబంధించి ఉత్తర్వులను ప్రభుత్వం బుధవారం జారీ చేసింది 16 మంది సభ్యులతో కూడిన కమిటీ సభ్యులను నియమించారు.....

# టీజీవో భవన్ లో ఉమెన్స్ డే వాల్ పోస్టర్ విడుదల

## - హైదరాబాద్ జిల్లా టీజీవో మహిళా కమిటీ నియామకం




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 5 ( నిజం చెబుతాం )టీజీవో భవన్ లో టీజీవో హైదరాబాద్ జిల్లా మహిళా విభాగంఉమెన్స్ డే వాల్ పోస్టర్– 2025 విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమ ముఖ్య అతిథి టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఏ సత్యనారాయణ, అసోసియేట్ ప్రెసిడెంట్ బి శ్యామ్ లు హాజరయ్యారు. కార్యక్రమానికి హైదరాబాద్ జిల్లా టీజీవో అధ్యక్షులు ఎం బి కృష్ణ యాదవ్ అధ్యక్షత వహించగా కార్యదర్శి ఏమే ఖాదర్. అసోసియేట్ ప్రెసిడెంట్ ఆశన్న లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీజీవో హైదరాబాద్ జిల్లా శాఖ మహిళలు అన్నిరంగంలో ముందుండాలని జిల్లా మహిళా విభాగాన్ని ఏలూరు శ్రీనివాసరావు బుధవారం ప్రకటించారు.హైదరాబాద్ జిల్లా మహిళా భాగం చైర్పర్సన్ గా ఇంజులారెడ్డి, కన్వీనర్ గా డాక్టర్ సునీత జోషి, వైస్ చైర్ పర్సన్ గా చంద్రజ్యోతి, కేపీ జయ. నీరజారెడ్డి. కోకన్వీనర్ గా డాక్టర్ అమరావతి యాదవ్, జి పావని, ట్రెజరర్ గా వందన, కార్యవర్గ సభ్యులుగా స్రవంతి, ఇందిరా లను నియమించారు. కార్యక్రమంలో పరమేశ్వర్ రెడ్డి, జి వెంకటేశ్వర్లు, శోకతు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

## - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 5 ( నిజం చెబుతాం)సోనియా గాంధీ నగర్ ఫేస్–3 అధ్యక్షులు కనకయ్య ఆధ్వర్యంలో క్రిష్ణ రెడ్డి నగర్ కామన్, కుషాయిగూడ లో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను ఎమ్మెల్యే ప్రారంబించారు .అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎండల తీవ్రత రోజురోజుకూ పెరిగిపోతున్నదని నిత్యం పరిసర ప్రాంతాలనుంచి నుంచి వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని,వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. చలివేంద్రం ఏర్పాటు అభినందనీయమని, బాటసారులు దాహార్తిని తీర్చేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు ,వివిధ కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాధికార సాధన సమితి ఆధ్వర్యంలో..."డా" సూరజ్ మండల్ యాదవ్ కి వినతి పత్రము



శేరిలింగంపల్లి, మార్చ్ 05 ( నిజం చెపుతాం ) : – యాదవ రాజ్యాధికార సాధన సమితి ఆధ్వర్యంలో... రేపటి భవిష్యత్తు కార్యక్రమాలకు.... ముందుండి నడిపించాలని, మీయొక్క సలహాలు, మాకు అందించాలని... యాదవ రాజ్యాధికార సాధన సమితి ఆధ్వర్యంలో..."డా" సూరజ్ మండల్ యాదవ్ గారికి వినతి పత్రము ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి వట్టే జానయ్య యాదవ్ , యాదవ రాజ్యాధికార సాధన సమితి రాష్ట్ర సలహాదారులు బేరి రామచంద్ర యాదవ్, యాదవ రాజ్యాధికార సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బడుగుల నాగార్జున యాదవ్, దాసరి నగేష్ యాదవ్ , కేశ బోయిన మల్లయ్య యాదవ్ , సాయన్న ముదిరాజ్ పాల్గొనడం జరిగింది.

# స్నేహ మహిళా మండలి ఆధ్వర్యంలో ఘనంగా ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు







## - ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,
## - కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చ్ 5 ( నిజం చెబుతాం ) స్నేహ మహిళా మండలి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఒక స్త్రీ తన ఇంటి తో పాటు సమాజాన్ని దేశాన్ని అభివృద్ధి చేస్తుందని స్త్రీలు ప్రతి రంగంలో అగ్రస్థానంలో నిలిచే మంచి నిర్వాహకులుగా పేరు ప్రతిష్టలు తెచ్చుకుంటున్నారని మహిళలు నిరంతరం శ్రమిస్తూ విశ్రమించరని స్త్రీల వలన భావితరాలకు శిక్షణ రక్షణ కలుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్, గంధం నాగేశ్వర్ రావు , యాదవ్ , శ్రీశైలం యాదవ్ బోదాసు నరేష్ , చంద్ర శేఖర్ , మురళి రమణ ,చంద్రం మహిళ మండలి అధ్యక్షురాలు మదన , సుజాత , భారతి టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పబ్లిక్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్...





జగిత్యాల, మార్చి 5 (నిజం చెపుతాం) బుధవారం రోజున జగిత్యాల పట్టణంలోని అల్ఫోర్స్ జూనియర్ కాలేజి,ఎస్ కె ఎన్ ఆర్ ,ఉమెన్స్ కళాశాల, శ్రీచైతన్య జూనియర్ కాలేజీ, ఎన్ఎస్వి జూనియర్ కాలేజీ లో జరుగుతున్న ఇంటర్ పబ్లిక్ పరీక్షల సెంటర్ లను పరిశీలించారు.జిల్లాలో మొత్తం విద్యార్థులు 14,450 మంది ఇంటర్ పరీక్షలు రాస్తున్నారు అని వీరి కోసం 28 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.పరీక్ష కేంద్రాల పరిసరాలు ప్రాంతాలలో బి ఎన్ ఎస్ యాక్ట్ (144) సెక్షన్ అమలు ఉంటుందని తెలిపారు.ఒక నిమిషం ఆలస్యంనీ తాజాగా 5 నిమిషాలు సడలిస్తూ ప్రభుత్వం అనుమతి ఇచ్చిందనీ తెలిపారు.ఇంటర్ పరీక్షలు ప్రశాంతత వాతావరణంలో జరుగుతున్నాయి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాటు చేయడం జరిగింది తెలిపారు.కలెక్టర్ వెంట, ఇంటర్మీడియట్ అధికారి నారాయణ ఎమ్మార్, రామ్ మోహన్, పాల్గొన్నారు.

# జగిత్యాల పట్టణంలోని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డాగ్స్ కెన్నెల్కె రూమ్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం

## - ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.



జగిత్యాల, మార్చి 5 (నిజం చెపుతాం)బుధవారం రోజున జగిత్యాల పట్టణంలోని జిల్లా పోలీస్ పరేడ్ మైదానం లో పోలీస్ శాఖ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక గదులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ గారి తో కలిసి ప్రారంభించారు.ముందుగా కలెక్టర్ పోలీస్ చే గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గారు మాట్లాడుతూ పోలీస్ జగిత్యాల ( పోలీస్ డాగ్స్) నేర పరిశోధన, భద్రతా చర్యలు, మాదకద్రవ్యాల నియంత్రణ, మరియు విపత్తు పరిస్థితుల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయిని,శిక్షణా సామర్థ్యం వల్ల పోలీసులు విభిన్న ఆపరేషన్లలో వీటిని వినియోగిస్తున్నారని అన్నారు. పోలీస్ జగిత్యాల ఇంతకు ముందు ఎస్సార్ ఎస్పి క్వార్టర్స్ లో ఉండేది అక్కడ సరైన వసతులు లేవని జిల్లా ఎస్పీ గారు మా యొక్క దృష్టికి తీసుకురావడం జరిగిందని. వీటికి శాశ్వతంగా గదులను కేటాయించాలని ఉద్దేశంతో వీటిని ప్రారంభించడం జరిగింది అని అన్నారు.జగిత్యాల నేరాల నిరోధం, విచారణ మరియు భద్రతాపరమైన చర్యల్లో కీలకమైన పాత్ర పోషిస్తున్నాయి. వీటి అధిక సామర్థ్యం, విశ్వసనీయత మరియు ప్రత్యేక శిక్షణ కారణంగా పోలీస్ వారికి ఎంతగానో సహాయపడతాయి అని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ గారికి ఎస్పీ అశోక్ కుమార్ గారు ఘనంగా శాలువాతో సత్కరించి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో, ఎస్పీ అశోక్ కుమార్, అడిషనల్ ఎస్పీ భీమ్ రావు, పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల, సైబర్ భద్రత పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

## - ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల, మార్చి 5 (నిజం చెపుతాం).జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారి ఆదేశాలమేరకు సైబర్ నేరాల, సైబర్ భద్రత పై అవగాహన గురించి ప్రతి నెల మొదటి బుధవారం రోజున సైబర్ జాగక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో వివిధ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ భద్రత , సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.సైబర్ నేరాలపై అవగాహన కల్పించి , సైబర్ నేరాలను నివారించడమే జిల్లా పోలీసుల లక్ష్యం అని సైబర్ సెల్ డిఎస్పీ డివి రంగ రెడ్డి అన్నారు. అందులో బాగంగా ఈ రోజు నలంధ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు, సైబర్ క్రైం, షీ టీం పై అవగాహన కల్పించడంలో భాగంగా తెలంగాణ పోలీస్ ఆధ్వర్యంలో సైబర్ జాగక్త దివస్ అనే కార్యక్రమం ద్వారా సైబర్ భద్రత తో పాటు సైబర్ నేరాలపై అవగాహన , నివారణకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ప్రస్తుత%శీ% డిజిటల్ అరెస్ట్ , జాబు ఫ్రాడ్ , సైబర్ స్లావరి , సైబర్ స్టాల్ కింగ్ , ఏపీకే ఫైల్ని ఉపయోగించి నకిలీ కస్టమర్ కేర్ మోసాలు, ఎక్కువగా జరుగుతున్నాయని వీటి పైన జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అదేవిధంగా వాట్సఅప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను పిల్లలు ఎక్కువ వాడుతున్నారు కాబట్టి వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లిదండ్రులు పిల్లలకు సూచించాలి. ఈ యెక్క కార్యక్రమ0 లో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు మిగతా వారికి అవగాహన కల్పించాల్సి ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయులు సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాల్సి ఉంటుంది. ఆన్లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అందరికీ అవగాహన తప్పనిసరి అన్నారు.అదే విదంగా మహిళలు హక్కులు , రక్షణకు షీ టీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన, ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని స్కూల్లో, కళాశాలలో, బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670783 కు లేదా డయాల్ 100 కు కాల్ చేయాలన్నారు. అదే విధంగా షీ టీం పని విధానం, పొక్సో ఆక్ట్, ఈవిటిజింగ్, ర్యాగింగ్ పై అవగాహన కల్పించారు.ఈ యొక్క అవగాహన కార్యక్రమం లో షి టీం ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సైబర్ క్రైమ్ ఎస్.ఐ దినేష్ మరియ నలంధ డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా మెగా మేళా లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్మార్చ్ 5( నిజం చెబుతాం )నాచారం డివిజన్ పరిధిలోని బద్ర గ్రాండ్ హోటల్ లో జరిగిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెగా మేళా లో మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ తో పాల్గొని ఔట్రేచ్ క్యాంపు ద్వారా లోన్ పొందిన లబ్దిదారులకు లోన్ కాపీ నీ అందజేయడం జరిగింది.ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన బ్యాంక్ అకౌంట్ కూడా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లోనే వుంది అని ఈ బ్యాంక్ ద్వారా అనేక ఉపయోగాలు ఉన్నాయి అని విద్యార్థుల లోన్ వల్ల పేద విద్యార్థులు కూడా బయటి దేశములో చదువుకునే అవకాశం వుంటుంది అని ఆయన అన్నారు.వినియోగదారులకు ఎల్లప్పుడూ వుండాలి అని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ భాస్కర్ రావు రఘునాథ్ సుధాకర్ పద్నాయక్ బ్యాంక్ సిబ్బంది బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ 2025 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ




సంగా రెడ్డి నారాయణ ఖేద్రృతినిధి తుక్కా రెడ్డి మార్చ్ 05(నిజం చెపుతాం )నారాయణఖేడ్ ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ 2025 నూతన క్యాలెండర్లను నారాయణఖేడ్ డిఎస్పి వెంకట్ రెడ్డి చేతుల మీదుగా అవిష్కరించడం జ రి గి ం ది . ఈ కార్యక్రమానికి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కొఠారి నర్సింలు. హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ఎక్కడ అన్యాయం జరుగుతుందో అక్కడ బాధితుల పక్షనా నిలబడి న్యాయం కోసం ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ కౌన్సిల్ టీం బాగ పనిచేయడం మంచి పరిణామమని అన్నారు. పేద ప్రజలకు, యువతకు న్యాయ చట్టాల పైన అవగాహనలు, ఈ ప్రాంతంలో మరిన్ని మంచి సేవలు చేయాలని టీంకి సూచించారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు,డి.ఓం ప్రకాష్.మెదక్ జిల్లా బాద్యులు సంతోష్ రావు పాటిల్.బిసి సంఘం అందోల్ డివిజన్ అధ్యక్షులు రాజశేఖర్,శ్రీనివాస్, అవుటి దత్తు, డిఎస్పి రైటర్ ప్రేమ్ కుమార్ సార్.తదితరుల పాల్గొన్నారు.

# నిరంతర విద్యుత్ సరఫరాకు ముందస్తు చర్యలు




## - ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్ రెడ్డి,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 5 ( నిజం చెబుతాం )వేసవిలోనూ నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు ముందుస్తుగా కావాల్సిన ఏర్పాట్లను చేపడుతున్నట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.డివిజన్ పరిధిలోని కాలనీలలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ఉండేందుకు కావాల్సిన ఏర్పాట్లను చేస్తున్నట్టుగా చెప్పారు. బుధవారం ఉప్పల్ డివిజన్ లో 100కేవీ విద్యుత్ ట్రాన్సుఫార్మర్ ను కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ ప్రారంభించారు. సరఫరాను ప్రారంభించి మాట్లాడారు.ఎన్నో ఏళ్లుగా సింగిల్ ఫేస్ విద్యుత్ సరఫరాతో తీవ్ర అసౌకర్యానికి గురైతున్న ఉప్పల్ హిల్స్ వాసులకు కార్పొరేటర్ ప్రత్యేక చొరవతో 100కేవీ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేయించారు. దీంతో కాలనీలో విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నవీన్ యాదవ్ గోవింద్ కుమార్ స్వామి ,అబ్బయ్య ,తుమ్మల దేవి రెడ్డి ,గురిగి సత్తయ్య తొంట శ్రీనివాస్ రెడ్డి .సుధాకర్ రెడ్డి టి విజయ్ సింగ్ .ఎస్ రామస్వామి డి యాదగిరి ఏం మురళి. టి మల్లేష్. కే మధు. రాము. కే బీరయ్య . ఏం రాములు, మహేష్, లావణ్య, సరిత, సుమ తదితరులు పాల్గొన్నారు.

## కంటైనర్ ఢీకొని వ్యక్తి మృతి



షాద్ నగర్ నిజం చెపుతాంమార్చ్ 5 ఫరూఖ్ నగర్ మండల పరిధిలో తిమ్మాజి పల్లి తండాకు చెందిన మూడవత్ శంకర్ కేశంపేట్ రోడ్ లోని యమ్మి చౌరస్తా వద్ద బైపాస్ రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ వైపు నుంచి మహబూబ్ నగర్ వైపు వెళుతున్న భారీ కంటైనర్ అతివేగంతో ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

## అపరిశుభ్రంగా ఉన్నటువంటి ప్రదేశాలని సంబంధిత సిబ్బందిచే క్లీన్ చేయిస్తున్న కార్పొరేటర్ ఇ.విజయ కుమార్ గౌడ్



అంబర్పేట్ : మార్చ్ 05( నిజం చెబుతాం )ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అంబర్ పెట్ డివిజన్ లో అపరిశుభ్రంగా వున్న,చెత్తాచెదారం వున్న ప్రదేశాలలో వెంటనే క్లీన్ చేయాలని స్వచ్ఛతకు ఆదిగా ప్రాధాన్యం ఇవ్వాలని సంబంధిత సిబ్బందికి సూచించారు, ప్రజలు కూడా తమ బాధ్యతగా ఎక్కడపడితే అక్కడ చెత్త వేయొద్దని,చెత్త సేకరించే ఆటోలోనే వెయ్యాలని తెలియజేశారుఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జమీల్ రూబీ విజయ్ %ంటు% సిబ్బంది భాస్కర్,ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## మాడ్గుల ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రం తనిఖీ

**- తాహాసిలార్ వినయ్ సాగర్..**



మాడ్గుల మార్చి 05 (నిజం చెపుతాం): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం వార్షిక పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో మాడ్గుల మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న పరీక్ష కేంద్రాన్ని తాహాసిల్దార్ వినయ్ సాగర్ తనిఖీ చేశారు.అనంతరం పరీక్ష నిర్వాహకులతో మాట్లాడుతూ విద్యార్థులు పరీక్ష కేంద్రంలోకి వచ్చేటప్పుడు పరీక్ష నిర్వాహకులు విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్ష గదిలోకి అనుమతించాలని నిర్వాహకులకు సూచించారు. అదేవిధంగా స్మార్ట్ ఫోన్లు,ఎలక్ట్రానిక్ వాచీలు,క్యాలిక్యులేటర్,ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష గదిలోకి అనుమతించకూడదని పరీక్ష నిర్వాహకులకు తెలిపారు.పరీక్ష కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించాలని పోలీస్ శాఖకు సూచించినట్లు ఆయన చెప్పారు.

## దుబార్ పెట్ గ్రామ సమస్యలు పరిష్కరిస్తా

**- త్వరలోనే గ్రామాన్ని సందర్శిస్తాను అని హామీ ఇచ్చిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్**



బోథ్ నియోజకవర్గ ప్రతినిధి మర్చి 05 ( నిజం చెబుతాం ) : ఇచ్చోడ మండలంలోని దుబార్ పెట్ గ్రామస్తులు బుధవారం రోజున బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ నివాసం లో మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా గ్రామ పటేల్ లు మహిళలు గ్రామం లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే అనిల్ జాధవ్ దృష్టికి తీసుకెళ్లారు. అన్ని సానుకూలంగా విన్న ఎమ్మెల్యే స్పందిస్తూ త్వరలోనే గ్రామాన్ని సందర్శిస్తానని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజల సమస్యలు తీర్చడం నా బాధ్యత నా మీద ఉన్న నమ్మకాన్ని వమ్ము చెయ్యకుండా గ్రామల అభివృద్ధి ప్రజల సేవకు ముందుంటానని తెలిపారు ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే ను శాలువతో సన్మానించారు.

## ఇద్దరు ఆర్ఐలను సస్పెండ్ చేసిన కలెక్టర్

మోతే ఫిబ్రవరి 5 నిజం చెబుతాం సూర్యాపేట జిల్లా మోతె మండల తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న ఇద్దరు గిర్దావర్లు (ఆర్ఐ)లను బుధవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సస్పెండ్ చేశారు.ఆర్ఐలు పనిచేస్తున్న ఎస్.కె మన్సూర్ అలీ,జె.నిర్మలదేవి పలు రికార్డులను ట్యాంపరింగ్ చేసినట్లుగా ఆరోపణలు రావడంతో విచారణకు ఆదేశించడం జరిగిందని, విచారణలో ట్యాంపరింగ్ జరిగినట్లు నిర్ధారణ కావడంతో సస్పెండ్ చేసినట్లుగా జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# దోమల నివారణ కు అన్ని చర్యలు చేపడతాం

**- ఎమ్మెల్యే బండారి**

మేడ్చెల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 5( నిజం చెబుతాం దోమల నివారణ కు అన్ని చర్యలు తీసుకుంటామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చిల్కానగర్ డివిజన్లోని హైకోర్టు కాలనీలో దోమల నివారణకు ఆయిల్ బాల్స్ చెరువులో వేసే కార్యక్రమం మరియు డ్రోన్ తో చెరువులో దోమల నివారణ కు స్ప్రే చేయించే కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మాజీ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గుర్రపు డెక్క చెత్త కారణంగా విపరీతంగా పెరిగిన దోమల వల్ల బస్తి మరియు కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని.బుధవారం ఎంటమాలజీ అధికారులతో పర్యవేక్షించి, గుర్రపు డెక్క తీయడంతో పాటు ఆయిల్ బాల్స్ ను డ్రోన్ ద్వారా దోమల నివారణకు రసాయనాల పిచికారి చేయడం జరుగుతుందని అన్నారు,లార్వా పెరుగుదల దోమల నివారణకు చర్యలు తీసుకోవడం జరిగినది అని ఆయన అన్నారు. అనంతరం కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గం లోని అన్ని చెరువులలో



గుర్రపు డెక్కన్ తొలగించాలని దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మాట్లాడిన ప్రతిఫలమే ఈరోజు ప్రతి చెరువులో గుర్రపు డెక్కన్ తొలగించే ప్రక్రియ నిరంతరం జరుగుతుందని అన్నారు. చిల్కానగర్ డివిజన్ ప్రజల తరపున ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ఎల్బీనగర్ జోన్ సీనియర్ ఎంటమాలజిస్ట్ రజని, ఏ ఈ నరేష్ రెడ్డి



బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎదుల్ల కొండల్ రెడ్డి ,వి బి నరసింహ ,కోకొండ జగన్ , ,చేర్యాల శ్రీనివాస్ ,ఎండి మహమ్మద్ ,మాస శేఖర్,అలిబిలి మహేందర్, సకినాల ప్రసాద్, ముధం శ్రీనివాస్ యాదవ్, ఫోటో బాలు, ఎండీ షఫీ , బాలేందర్, సుందర్, నర్సింగ్ నేత ,శ్యామ్ , జిల్లాల ప్రవీణ్, మార్క శీను ,ఆటో బాలు, మహిళా నాయకురాలు ,సైనాజ్, సత్యవతి, శారద, తదితరులు పాల్గొన్నారు

# ఏసిపికి ఫిర్యాదుతో బయటపడ్డ భూభాగోతం

**- ఇరు వర్గాల వాదనతో నిలిచిన రిజిస్ట్రేషన్ల ప్రక్రియ...**

**- రిజిస్ట్రేషన్ల కోసం వచ్చిన రైతన్నలు గంటల తరబడి పడిగాపులు..**

మాడ్గుల మార్చి 05 (నిజం చెపుతాం):మాడ్గుల మండలం అన్నేబోయన పల్లి గ్రామ శివారు లోని సర్వేనెంబర్ 92 లో సాగర్ జాతీయ రహదారి నిర్మాణం చేపట్టిన భూమిని రిజిస్ట్రేషన్ చేయాలని తహసిల్దార్ తో బుధవారం కొందరు రియాల్టర్లు వాదనకు దిగడంతో గంటల తరబడి రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిలిచిపోయింది.ఫలితంగా రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన రైతులు పడిగాపులు కాయాల్సిన దుస్థితి నెలకొందని వారు వాపోయారు.అన్నే బోయనపల్లి గ్రామ శివారులోని సర్వేనెంబర్ 92 లోఉన్న రెండు ఎకరాల 9 గుంటల భూమిలో నుండి జాతీయ రహదారి నిర్మాణం చేపట్టినా ధరణిలో అట్టి విస్తీర్ణాన్ని తొలగించకపోవడంతో పాత పట్టేదారులైన ఆకుతోటపల్లి నరసింహ,పెరిటిపల్లి శ్రీనివాస్ పేరిట పాస్ బుక్కులు జారీ అయ్యాయి.కోట్ల రూపాయల విలువచేసే ఆ భూమిపై కన్నేసిన రియాల్టర్లు పట్టేదారులతో అగ్రిమెంట్ చేసుకుని మంగళవారం స్లాట్ బుక్ చేసి బుధవారం రిజిస్ట్రేషన్ కోసం వచ్చారు. అప్పటికే ఆ భూమి వివాదంలో ఉందని ఇన్వెస్టిగేషన్ పూర్తయ్యే వరకు లావాదేవీలు నిలిపివేయాలని ఏసీపికి ఫిర్యాదుతో తాసిల్దార్ విచారణ తదుపరి రిజిస్ట్రేషన్ చేస్తామని చెప్పడంతో రియాల్టర్లు తహసిల్దార్ తో గొడవకు దిగారు.భూమి వివాదంలో ఉందని రిజిస్ట్రేషన్ చేయడానికి వీలు కాదని సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తహ సిల్దార్ చెప్పడంతో చేసేది లేక రియల్టర్ లు వెనుతిరిగారు. దీంతో గంటల తరబడి రిజిస్ట్రేషన్ నిలిచిపోవడంతో రైతులు తమ పొలాలు రిజిస్ట్రేషన్ చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం రైతుల వినతి మేరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియను అధికారి చేపట్టారు.ఏసీబీ దృష్టికి కొంతమంది రైతులు తీసుకుపోవడం వల్ల ఈ సమస్య బయటికి వచ్చింది కానీ ఇలాంటి సమస్యలు మాడ్గుల



మండలంలో కోకొల్లలుగా ఉండడంతో పాటు రిజిస్ట్రేషన్ల ప్రక్రియ సైతం కొనసాగినట్లు దీనికి పరిష్కారం మునుముందు భూభారతితో అయినా అవుతుందా అని పలువురు చర్చించుకోవడం గమనార్హం.

# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందె బాబయ్య**

షాద్ నగర్ నిజం చెపుతాం మార్చ్ 5 విట్యాల గ్రామంలో కేంద్ర ప్రభుత్వం నిధులతో మాజీ సర్పంచ్ చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో సీసీ రోడ్ పనులను ప్రారంభించడం జరిగింది.ఈయొక్క సీసీ రోడ్ ప్రారంభోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందె బాబయ్య ముఖ్య అతిథులు గా పాల్గొని ప్రారంభించడం జరిగింది.విష్ణువర్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూగత పది సంవత్సరాలనుండి తెలంగాణలో గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందాయంటే కేవలం కేంద్ర ప్రభుత్వం నిదులనుండే అని అన్నారు.ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడీ గారు గ్రామ పంచాయతీ లకు, మున్సిపాలిటీలకు అనేక నిధులు కేటాయించడం జరిగిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ ఎన్నికలు సరైన సమయంలో నిర్వహించి ఉంటే కేంద్రం నుండి అనేక నిధులు వచ్చేవని అన్నారు.గత పాలకులు గ్రామ పంచాయతీలను పట్టించుకోలేదు ఇప్పుడు రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం తీరు గత పాలకుల మాదిరిగానే వ్యవహరించడం సిగ్గు చేటని అన్నారు.సీసీ రోడ్లు, వీధి లైట్లు, త్రాగు నీరు కు కేంద్ర ప్రభుత్వం ఎన్నో నిధులు కేటాయించడం జరుగుతుంది కావున రాష్ట్ర ప్రభుత్వం త్వరలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించి అభివృద్ధి కి సహకరించాలని విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.అందె బాబయ్య గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన కార్యకర్తలు సిద్ధంగా ఉండాలనీ అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీగా గెలిచినప్పుడే రాష్ట్రం లో అధికారం లోకి వస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పిట్టల సురేష్, రఘు గౌడ్, శివ శంకర్, వినోద్



నాయక్, విష్ణు, వెంకటేష్, సునీత,, అభిరామ్, భైరమోని వెంకటేష్,రెబ్బనమోని యాదయ్య, జె రమేష్, యాదయ్య, టిక్యా, జెటవత్ శ్రీను, చిన్న రాజు, కావలి యాదయ్య, %ఽ% నర్సిములు, రవి, కృష్ణ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అద్దంకి దయాకర్‌కు ఎమ్మెల్యే ఎమ్మెల్సీ దక్కేనా?

**- ఉమ్మడి నల్గొండ నుండి సీటు కోసం జోరుగా పోరాటం చేస్తున్న సిపిఐ నేతలు.**

**- అద్దంకి దయాకర్ కు గతంలో భంగపాటు.**

**- ఈసారైనా ఎమ్మెల్సీ ఇవ్వాలని కోరుతున్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.**

హైదరాబాద్ ప్రతినిధి మార్చి 5 నిజం చెపుతాంతెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఎన్నికలు వస్తున్న తరుణంలో ఈసారైనా తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ రావాలని బలంగా పార్టీ శ్రేణులు మరొక పక్క జిల్లా మంత్రులతో భేటీ, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మనసులో ఉన్నది. అయినప్పటికీ ఉమ్మడి నల్గొండ జిల్లాలో దేవరకొండ మునుగోడు నియోజకవర్గంలో సిపిఎ పార్టీ శ్రేణులు బలంగా ఉండి గతంలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి గెలుపు పోరులో బాటలు వేశారు. ఇప్పటికే ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఇరువురు మంత్రులు, కార్పొరేషన్ చైర్మన్లు, ఎమ్మెల్సీ స్థానాలు కూడా ఉన్నవి. సీనియర్ నాయకులు అద్దంకి దయాకర్ విషయానికి వస్తే గతంలో అసెంబ్లీ టికెట్ ఆశించి సీటు రాలేదు, ఎమ్మెల్సీగా రాలేదు దీనికి తోడు కార్పొరేషన్ పదవులు కూడా దక్కలేదు. కానీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి అతి సన్నిహిత వ్యక్తుల్లో ఈయన ఒకరు. ప్రియారిటి అదే విధంగా ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో ఒక పదవి లేకపోవడం బాధాకరమైన విషయమే. అన్నీ ఉన్న ...అల్లుడు నోట్లో శని అనే సామెత లాగా ప్రయాణం కొనసాగుతుంది. ప్రస్తుతం రాష్ట్రంలో 5ఎమ్మెల్యే ఎమ్మెల్సీ స్థానాలు ఎన్నికల్లో ఉండగా ఉమ్మడి నల్గొండ జిల్లా స్థానానికి విపరీతమైన పోటీ జరుగుతుంది అయినప్పటికీ తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి లో ముందుకు రావాలంటే సీనియర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర



నాయకులు అద్దంకి దయాకర్ కు ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఇవ్వాలని ఈ ప్రాంత కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మేధావులు, కోరుతున్నారు.

## 40 రోజుల ఉపవాస ప్రార్ధనల ప్రారంప సందర్భంగా పండ్లు మజ్జిగ పంపిణీ

**- మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్.**

నేరేడుచర్ల మార్చి ,5 నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల హుజూర్ నగర్ నియోజకవర్గ చేయూత పాస్టర్ ఫెలోషిఫ్ ఆద్వర్యంలో హుజూర్ నగర్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ రాపోలు ఫిలిప్ అధ్యక్షతన క్రైస్తవుల పవిత్ర ఉపవాస దినాల ప్రారంభం సందర్భంగా పేదలకు పండ్లు మజ్జిగ పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేరేడుచర్లమాజి మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ హాజరై వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రైస్తవుల కు అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలియచేశారు ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ నియోజకవర్గ చైర్మన్ టి. కృపా దానం నియోజకవర్గ అధ్యక్షులు కె జె ఉదయ్ బాబు ,సలహాదారులు వి లాజర్ , ట్రెజర్ యన్ యెహన్ , నేరేడుచర్లమండల దైవ సేవకులు గిద్యోను ప్రసాద్ ఇస్రోన్ గమానేలు గోవిందు కార్తిక్ మరియు గరిడేపల్లి మండల అధ్యక్షులు యం రాజు గౌరవ సలహాదారులు ఐజాక్ న్యూటన్ తదితరులు పాల్గొన్నారు



## బృగ మాలిక సోమేశ్వర స్వామి దేవస్థానం



**- హుండి ఆదాయం మొత్తం 3, 64 ,776 రూపాయలు .**

నేరేడుచర్ల మార్చి, 5 నిజం చెపుతాం న్యూస్:బృగు మాలిక సోమేశ్వర స్వామి దేవస్థానం సోమవారం గ్రామం నందు బుధవారం హుండీ లెక్కించగా ఒక సంవత్సరం ఒక లక్ష పదివేల 876 వచ్చినవి,టికెట్ల ద్వారా 63,900, కొబ్బరికాయల ద్వారా ఒక లక్ష యాబై వేలరూపాయలు, లడ్డు పులిహోర ద్వారా 85 వేల రూపాయలు, మొత్తం మూడు లక్షల 64 వేల 776 రూపాయలు వచ్చినది హుండీ లెక్కింపు మిర్యాలగూడ డివిజన్ ఇన్స్పెక్టర్ ఏడుకొండలు పర్యవేక్షణ అధికారిగా చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ ధర్మకర్తలు లోడంగి లక్ష్మయ్య పెండెం సైదులు సోమయ్య బాలామణి ఆలయ పూజారి శ్రీనివాస్ శాస్త్రి నాగు నాయక్ కృష్ణారావు బిక్షం వెంకయ్య సైదులు నరసయ్య వెంకటేశ్వర్లు శీను వెంకన్న లక్ష్మయ్య అజిత్ అజయ్ చందు కిట్టయ్య సురేష్ రవి లింగయ్య గోపాలకృష్ణ మల్లికార్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న కె .ఎన్ .డిజిటల్ సేవ

**- సామాజిక కార్యకర్త తక్కెళ్ళ నాగార్జున్.**



నేరేడుచర్ల మార్చి, 5 నిజం చెపుతాం న్యూస్:జానలదీన్న గ్రామంలో చిట్యాల మంగయ్య అనే వ్యక్తికి గత రెండు నెలల క్రితం యాక్సిడెంట్ అయి వ ం ం చా ని ే క పరిమితమయ్యాడు ఇట్టి విషయాన్ని గమంచిన స్థానిక సామజిక కార్యకర్తలు తక్కెళ్ళ నాగార్జున అభ్యర్థన మేరకు బుధవారం నాడు దాత కె ఎన్.ఇంటర్నెట్ డిజిటల్ సేవా బానోత్ వెంకటేశ్వర్లు వెంటనే స్పందించి మంగయ్య కి 5000 రూపాయలు నగదు మరియు 50%నస్త్రం% బియ్యం నిత్యావసర సరుకులు ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమం లో నవీన్ కుమార్ ,శ్రీనివాస్ గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు

## దంత వైద్యుల రోజు

నోరు, దంతాలు, చిగుర్ల ఆరోగ్య పరిరక్షణలో అవిశ్రాంత సేవలను అందిస్తున్న డెంటిస్టుల అమూల్య సేవలను గుర్తించిన పౌర సమాజం ప్రతి ఏటా మార్చి 6వ తేదీన జాతీయ దంత వైద్యుల దినోత్సవాన్ని పాటించడం 2013 నుంచి ఆనవాయితీగా మారింది. దంత ఆరోగ్య పరిరక్షణ, నోటి పరిశుభ్రత, చిగుర్ల ఆరోగ్యం లాంటి అంశాలను సామాన్య ప్రజలకు అవగాహన కల్పించడం, తొలి దశలోనే రోగ నిర్ధారణ చేయడం, చికిత్సలు, ముందు జాగ్రత్తలు లాంటి అతి విలువైన సేవలను డెంటిస్టులు కల్పిస్తున్నారు. నోటి, దంత ఆరోగ్య పరిరక్షణ పట్ల అవగాహన, వ్యాధుల నివారణ, దంత అనారోగ్యాల చికిత్సలు, కాస్మొటిక్ డెంటిస్టరీ, సంపూర్ణ ఆరోగ్య సిద్ధి లాంటి లక్ష్యాలను సాధించడంలో దంత వైద్యులు అంకిత భావంతో అమూల్యమైన సేవలను అందిస్తున్నారు. నిత్యం రెండు సార్లు ఉదయం/ రాత్రి నిద్రకు ముందు దంతాలను సాఫ్ట్ బ్రష్‌తో శుభ్రం చేసుకోవడం, దంతాల్లో ఆహారం చిక్కుకోకుండా జాగ్రత్త పడడం లేదా చిక్కుకున్న వాటిని శుభ్రం చేసుకోవడం, నాలుకను శుభ్రం చేయడం, తిన్న తర్వాత నోటిని జాగ్రత్తగా శుభ్రం చేసుకోవడం, ప్రతి 3 లేదా 4 మాసాలకు ఒకసారి టూత్ బ్రష్‌ను మార్చడం, ఆడుతున్న సమయాల్లో మౌత్ గార్డ్‌లను వాడడం, గర్భవతులు తప్పనిసరిగా ప్రసవానికి ముందు దంత వైద్యుల సలహాలు తీసుకోవడం, ఏడాదికి రెండు పర్యాయాలు దంత వైద్యులను సంప్రదించడం, పోషకాహారం తీసుకోవడం, అతి శీతల పదార్థాలకు దూరంగా ఉండడం, పొగాకు లాంటి దురలవాట్లకు దూరంగా ఉండడం లాంటి జాగ్రత్తలు దంత ఆరోగ్యాలకు పునాదులుగా పని చేస్తాయి.మన ఆరోగ్యకర చిరునవ్వుకు కారణమైన తెర వెనుక హీరోలుగా దంత వైద్యులు చేస్తున్న నసేవలకు తగు విధంగా కృతజ్ఞతలు తెలియజేయడం మన కనీస ధర్మం.

# అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ వేడుకలు..

**- చల్లగుండ్ల శిరోమణి పిఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి...**




నేరేడుచర్ల మార్చి ,5 నిజం చెపుతాం న్యూస్: మహిళల శ్రమ దోపిడి లైంగిక దాడులు నరికట్టాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి చల్లగుండ్ల శిరోమణి డిమాండ్ చేశారు, అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం ఈనెల 1 నుండి 8 వరకు అన్ని గ్రామాల్లో మండలాల్లో 8వ తారీఖున జరగబోయే జిల్లా సమావేశాన్ని విజయవంతం చేయాలంటూ బుధవారం హుజూర్నగర్ డివిజన్లో నేరేడుచర్లలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శిరోమణి మాట్లాడుతూ భారత పాలకవర్గాలు పెట్టుబడిదారు లాభం చేస్తున్న విధానాల వల్ల నిరుపేదలకు పూటకడవని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు ఈ పూట గడవని పరిస్థితులు మారడానికి రకాల పనుల్లో సతమతిస్తూ తమ కుటుంబాలను వెల్లదీస్తున్నారని అన్నారు చిన్న పని దొరికిన చేయడానికి సిద్ధపడ్డారు అన్నారు. ఇది అవకాశంగా ఉపయోగించుకొని పని ప్రదేశాలలో మహిళల లైంగిక దోపిడి గురి చేస్తున్నారని ఆవేదం చందారు. అంతేకాకుండా సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా సగం వేతనమిస్తూ శ్రమ దోపిడి గురించి చేస్తున్నారని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు సూరం రేణుక, జిల్లా సభ్యురాలు అయితే పద్మ, హుజూర్నగర్ డివిజన్ కమిటీ పిఓడబ్ల్యు అధ్యక్షురాలు చందనబోయిన లక్ష్మి, ఉపాధ్యక్షురాలు సయ్యద్ రేష్మ, ప్రధాన కార్యదర్శి వేమునూరు పావని, కోశాధికారి శ్యామల, సి.పి.ఐ. ఎంఎల్ మాస్ లైన్ పార్టీ డివిజన్ నాయకురాలు సందేసత్యమ్మ, మండల పిఓడబ్ల్యు అధ్యక్షురాలు , పట్టణ అధ్యక్షురాలు మల్లేశ్వరి, మాలాంబి, ఫాతిమా నరసమ్మ లక్ష్మమ్మ నాగేంద్ర ,బుచ్చమ్మ, జానమ్మ సావిత్రమ్మ అలివేలు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం పతాకాన్ని ఆవిష్కరణ

**- మహిళ నాయకురాలు ఏ .లక్ష్మి.**




నేరేడుచర్ల మార్చి, 5 నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మండల కేంద్రంలో తెలంగాణ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారంఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ మహిళా సమాఖ్య సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మీ మాట్లాడుతూ. మన దేశంలో ఒక మహిళ భారత ప్రధానిగా పనిచేసిన ఘన చరిత్ర అని గ్రామపంచాయతీ వార్డు మెంబర్ మొదలుకొని ప్రధానమంత్రి వరకు అనేకమంది మహిళలు ఈ దేశంలో రాజ్యాధికారంలో.పాలనలో భాగం పంచుకున్నారని, కింది స్థాయి ఉద్యోగురించి ఐఏఎస్, ఐపీఎస్ అధికార స్థాయి వరకు అనేక మంది మహిళలు పని చేశారని... పని చేస్తున్నారని, కానీ దేశంలో మహిళలపై దౌర్జన్యాలు ఆగడాలు ఆగటం లేదని ఒంటరి మహిళలపై హత్యాచారాలు కామాంధులు ఆగడాలు, వరకట్నచావులు గ్యాంగ్ రేప్ లు నిత్య కృత్యమయ్యాయని ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా మహిళలకు రక్షణ కరువైందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవ్యవస్థలో ఉన్న లోపాలవల్ల నిందితులు సునాయసంగా తప్పించుకుంటున్నారని సరైన శిక్షలు పడకపోవడంతో నేరస్తులు పెచ్చుమీరి పోతున్నారని, డబ్బు కలవారికి ఒక న్యాయం డబ్బు లేని వారికి మరొక న్యాయం జరగటం వల్లనే ఈ పరిస్థితి దాపురించిందని చట్టం అందరికీ ఒకేలాగ ఉండాలి గాని డబ్బున్న వారికి చట్టం చుట్ట%శీ%లా మారకూడదని ఆమె అన్నారు. అత్యాచారాలు లేని ఒక మహోన్నత భారతాన్ని నిర్మించుకునేందుకు ప్రజలు పాలకులు, మహిళా సంఘాలు ఐక్యంగా కృషి చేయాలని ఆమె కోరారు కార్యక్రమంలో ఉడతల సత్యవతి, పఠాన్ ఆశ చిలుకూరి పద్మ, లక్ష్మమ్మ సరిత, పద్మ పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికలు-ప్రజాస్వామ్య విలువలు

ఆంధ్ర రాష్ట్రంలో మూడు శాసనమండలి స్థానాలకు ఫిబ్రవరి 27న జరిగిన ఎన్నికలు రెండు ప్రత్యేకమైన ప్రాధాన్యతలను సంతరించుకున్నాయి. ఒకటి రాష్ట్రంలోని అధికార తెలుగుదేశం పార్టీ కూటమి కొంతమంది అభ్యర్థులను నిలపగా, వారికి ప్రత్యర్థులుగా రాజకీయాలకు అతీతంగా ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్) అభ్యర్థులకు మధ్య పోటీ జరగడం. రెండోది ఈ పిడిఎఫ్ అభ్యర్థులపై గెలవడానికి ఇటీవల కాలంలో రాష్ట్రంలో ఎన్నడూ లేనంతగా టిడిపి అనేక అడ్డదారులు తొక్కడం.టిడిపి వర్సెస్ పిడిఎఫ్ అన్నట్టుగా ఎన్నికలు జరిగాయి. ఇది ఒక రకంగా చూస్తే శుభ పరిణామమే. ఎందువల్లనంటే ఎటువంటి విలువలు పాటించని అభ్యర్థుల మధ్య పోటీ జరిగితే అందరూ ఒక్కటే, ఎవరు గెలిచినా ప్రజలకు న్యాయం జరగదు అనుకోవడం సహజం. అలాగే అటువంటి ఎన్నికలలో ప్రజా సమస్యలు చర్చకు కూడా రావు. కానీ ఈ ఎన్నికల్లో ప్రధాన పోటీదారులుగా టిడిపి, పిడిఎఫ్ అభ్యర్థులు వుండడంతో ప్రధాన అంశాలు చర్చకు వచ్చాయి. ఇది ఆహ్వానించవలసిన పరిణామం.గుంటూరు, కృష్ణ స్థానానికి, గోదావరి జిల్లాల స్థానానికి తెలుగుదేశం, జనసేన అభ్యర్థులు గెలవగా, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి తెలుగుదేశం, జనసేన బలపరిచిన అభ్యర్థి ఓడిపోయారు. మూడు నియోజకవర్గాల్లోనూ ప్రధాన ప్రత్యర్థులుగా పిడిఎఫ్ అభ్యర్థులు నిలిచారువాస్తవంగా పెద్దల సభకు ఎన్నుకోవాల్సిన ఈ స్థానాలలో రాజకీయ పార్టీలు జోక్యం చేసుకొని, వీటిని మరో సాధారణ ఎన్నికల లాగా చేయడం సమంజసం కాదు. ఈ ఎన్నికలలో రాష్ట్ర అధికార పార్టీ, ముఖ్యమంత్రితో సహా నేరుగా రంగంలోకి దిగారు. అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. హుందాగా జరగవలసిన ఎన్నికల్లో చైతన్యం ప్రదర్శించవలసిన ఓటర్లకు నిస్సిగ్గుగా డబ్బులు పంచారు. కానుకలు అందజేశారు. సిగ్గు, బిడియం లేకుండా కులం పేరు చెప్పి కూడా ఓట్లు దండుకున్నారు. ఈ రకంగా సాధారణ ఎన్నికల స్థాయిని మరిపించి, పెద్దల సభకు కళంకం తెచ్చేలా కూటమి పార్టీలు దిగజారాయి.ఎన్నికల్లో అందరూ గెలవరు కదా! అందువల్ల పోటీ చేసే అభ్యర్థులకు గెలుపు, ఓటములు సహజమే. అలాగే ఎన్ని అడ్డదారులైన తొక్కి గెలిస్తే, అలాంటి గెలుపు నైతికంగా సరైనదేనా అన్నది పరిశీలించవలసిన విషయమే. దీనికి భిన్నంగా ప్రజలను చైతన్య పరుస్తూ, ప్రజా సమస్యల మీద నిరంతరం కృషి చేస్తూ, ఎన్నికల్లో ప్రచారానికి ఏ అడ్డదారులు తొక్కకుండా, ఆ యా తరగతుల ప్రజల సమస్యలే ఎజెండాగా, రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పోటీ చేసిన అభ్యర్థులు ఓడిపోతే అప్పుడు గెలుపు ఓటములను ఎలా చూడాలి అన్నది ప్రధానమైన అంశంప్రజాస్వామ్య స్ఫూర్తితో ఆలోచిస్తే, మన రాజ్యాంగంలో ఓటు పరమ పవిత్రమైన హక్కు. దీనిని బజార్లో సరుకుగా మార్చేసి నోటుతోనో, మందుతోనో, కులం పేరుతోనో ప్రభావితం చేసి ఓట్లు వేయించుకుంటే అంతకంటే నీచం మరొకటి ఉండదు. అందులోనూ విద్యావంతులు ఓటర్లుగా ఉన్న ఈ ఎన్నికలలో మరింత ఘోరం. ఓటర్లను వాస్తవాలను ఆలోచించేలా, వారిని ఏ రకమైన ప్రలోభాలకు గురి చేయకుండా వదిలేసి, ఒక స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగి గెలిస్తే అప్పుడు అసలైన ప్రజాస్వామ్య ఎన్నిక అని భావించవచ్చు. కానీ అధికారం, పదవులు రుచి మరిగిన రాజకీయ పార్టీలు అలా చేస్తాయనుకోవడం అవివేకమే.అయితే అందరూ అలాగే ఉంటారని భావించలేం. ఎన్నికలలో ఓడిన ముగ్గురు పిడిఎఫ్ అభ్యర్థులు నీతి, నిజాయితీ, విలువలకు కట్టుబడి ఎన్నికల్లో పోటీ చేశారు. ప్రత్యర్థులు అడ్డదారులు తొక్కుతున్నారని తెలిసినా, వీరు మాత్రం అడ్డదారులు కాదు కదా కనీసం ఒక్క తప్పటడుగు కూడా వేయలేదు. ఇటువంటి విలువలకు కట్టుబడి పోటీ చేయడం నేటి కలుషిత రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో చాలా అరుదు. కానీ ఇది సాధ్యమేనని పిడిఎఫ్ అభ్యర్థులు నిరూపించారు. ఇది చాలా గొప్ప విషయం. ఈ వాస్తవాన్ని ప్రత్యర్థులు బయటకు చెప్పలేకపోయినా, వీరికి మనసంటూ ఉంటే, మనసులోనైనా అభినందించి తీరాలికృష్ణ, గుంటూరు పట్టభద్రుల ఎన్నికల్లో అధికార తెలుగుదేశం పార్టీ అన్ని అఘాయిత్యాలకు పాల్పడింది. డబ్బులు, మందు, బిర్యానీ వంటివి పంచడమే కాకుండా, అవి కూడా తమను గెలిపించలేవనే అనుమానంతో అనేక బూతుల్లో పోలీసుల సహకారంతో పిడిఎఫ్ ఎన్నికల ఏజెంట్లను బయటకు తరిమేసింది. రాష్ట్రంలో ఇటీవల కాలంలో అసెంబ్లీ ఎన్నికలలో కూడా లేనట్లుగా ఎన్నికల సిబ్బందిని లొంగదీసుకుని, కొన్ని ప్రాంతాలలో పోలింగ్ బూత్‌లను స్వాధీనం చేసుకుని, ఓట్లు గుద్దుకుంది. ఓటమి తప్పదనే భయంతోనే ఇటువంటి దిగజారుడు చర్యలకు పాల్పడింది. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేసింది.గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎన్నికల్లో అధికార కూటమి పూర్తిగా కులం కార్డును వాడుకుంది. దానితోపాటు డబ్బు, అధికార దుర్వినియోగానికి పాల్పడింది. అయినా ఓడిపోతామనే భయంతో ఎన్నికల రోజున మంత్రులు, ఎమ్మెల్యేలు ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా నేరుగా ఎన్నికల బూత్‌ల లోకి ప్రవేశించారు. ఎన్నికల సిబ్బందిపై ఒత్తిడి తీసుకొచ్చి జిరాక్స్ ఐడి కార్డులు చూపించి దొంగ ఓట్లను యథేచ్ఛగా వేయించుకున్నారు.ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలకు మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రత్యక్షంగా రంగంలోకి దిగారు. వీరి కేంద్ర మంత్రి, శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు ఏకంగా వీడియో ద్వారానే ప్రచారానికి దిగారు. ప్రైవేట్ విద్యాసంస్థల ప్రతినిధిగా పోటీ చేస్తున్న ఒక స్వతంత్ర అభ్యర్థిని బెదిరించి, ప్రలోభ పెట్టి వీరి అభ్యర్థికి మద్దతుగా ఉపసంహరించుకునేలా చేశారు. ఎమ్మెల్యే అయిన మాజీ టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కనీసమైన మర్యాద కూడా లేకుండా హైస్కూల్ హెడ్ మాస్టారి సీట్లో కూర్చుని ప్రచారం చేశారు. ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు అనేకమంది ఓటర్లకు దగ్గరుండి ఓటర్లను ప్రభావితం చేసే చర్యలకు దిగజారారు. అయినా ఓటర్లు వీరిని తిరస్కరించి ఓడించారుకానీ, విచిత్రం ఏంటంటే కింద పడినా తామే గెలిచామని చెప్పుకోవడం తెలుగుదేశం నాయకులకే చెల్లింది. శ్రీకాకుళం జిల్లాకు చెందిన మంత్రి, మాజీ టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు గెలిచిన శ్రీనివాసులు నాయుడు కూడా మా మద్దతుతోనే గెలిచారని ప్రచారం చేసుకుంటున్నారు. ఇంకా విచిత్రంగా పిడిఎఫ్ అభ్యర్థి వైసిపి మద్దతుతో పోటీ చేశారని ఆయన, ప్రస్తుత టిడిపి అధ్యక్షుడు అసత్యాలను, అవాస్తవాలను పేర్కొన్నారు. ఇది ఏ రకమైన సంస్కారమో వారికే తెలియాలి.నిజాయతీగల ఒక సాధారణ పౌరుడుగా చూస్తే ఇటువంటి గెలుపు కూడా ఒక గెలుపేనా అనే సందేహం కలగక మానదు. దీని కంటే నిజాయితీగా పోరాడి, ఓడిపోయిన వారే గొప్పవారు కదా అనేది కూడా అనిపించక మానదు. అందుకే ఈ ఎన్నికలలో 'గెలిచినవారు ఓడారు %-% ఓడిన వారు గెలిచారు' అని చెప్పడం సముచితంగా ఉంటుంది. ఎందుకంటే ఎన్నికలలో ఓడిన పిడిఎఫ్ అభ్యర్థుల ఎన్నికల ఖర్చే తక్కువ కాగా, ఆ ఖర్చును కూడా వీరి సంఘ సభ్యులే భరించడం.ఎన్నికలలో పోటీ చేసిన వారు గెలవడానికి అన్ని శక్తులు ఒడ్డడం సహజమే. అయితే గెలవడానికి అడ్డదారులు తొక్కడం మాత్రం రాజ్యాంగ విరుద్ధమే. ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా తెలుగుదేశం కూటమి నాయకులు వ్యవహరించారు. దీనికి భిన్నంగా పిడిఎఫ్ అభ్యర్థులు ముగ్గురూ ఓడిన వెంటనే వారు ఇచ్చిన సందేశంలో పోరాటాల్లోనూ, సమస్యలు పరిష్కారాల్లోనూ మీతోనే ఉంటామని, మీ మధ్యనే ఉంటామని, పోరాటాల్లో ముందు వరసనే ఉంటామని ఓటర్లకు తెలియజేయడం వారి హుందాతనానికి నిదర్శనం. అటువంటి ఉన్నత విలువలను కలిగిన వారిని ఆదరించడం సమాజ ఉన్నతికి అత్యవసరం.